

కెవిపిఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 4వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నవంబర్ 28న ఉదయం 11 గంటలకు కిసాన్ ఘాట్ నుండి పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు జరుగు భారి ర్యాలీ, అంబేద్కర్ విగ్రహం ముందు జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, కెవిపిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఆనంద్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కేరళ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి , దళిత్ సోషన్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ అధ్యక్షులు కె. రాధాకృష్ణన్, డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కెవిపిఎస్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన జాన్ వెస్లీ పాల్గొంటారని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర తొలి రాజధాని నగరం పోరాటాల పురిటిగడ్డ, కర్నూలు జిల్లాలో సామాజిక ఉద్యమాల వేగు సుక్కాగా ఉన్న కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభ నవంబర్ 28, 29 తేదీలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. నేటికీ దళితులపై కొనసాగుతున్న అంటరానితనాన్ని అంచలంచెలుగా ప్రజలను చైతన్యపరిచి ప్రతిఘటన పోరాటాల ద్వారా సమూల నిర్మూలనకు కృషి చేస్తున్న ఏకైక సంఘం కెవిపిఎస్ రాష్ట్రవ్యాప్తంగా గత 24 సంవత్సరాల కాలంలో అనేక ప్రతిఘటన పోరాటాలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ముఖ్యంగా కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హోసూరు, ఎమ్మిగనూరు మండలం తిమ్మాపురం, నందవరం మండలం గురజాల, దేవనకొండ మండలం కుంకునూరు, ఆదోని మండలం కుప్పగల్, సంతేకుడ్లూరు, కోడుమూరు మండలం అనుగొండ గ్రామాలలో ఏండ్లకు ఏండ్లుగా కొనసాగుతున్న అంటరానితనాన్ని అంతమొందించామన్నారు. జిల్లాలో కులాంతర వివాహం చేసుకున్న దళితులపైన దాడులు, దౌర్జన్యాలు జరిగినప్పుడు స్మశానాల సమస్యపై, దళితుల భూమి సమస్యపై, దేవాలయ ప్రవేశాల సందర్భంలో కటింగ్ షాపుల్లో దళితు కు కటింగ్ చేయాలని అనేక రాజీ లేని పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. అయినా సాధించినవి కొన్నేనని సాధించాల్సినవి కోకోల్లలుగా ఉన్నాయన్నారు. ప్రజాతంత్ర వాదులు అభ్యుదయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



మాట్లాడుతున్న అండ్ర మాల్యాద్రి, ఆనంద్ బాబు

పరిశుభ్ర నగరమే ప్రధాన లక్ష్యం

ప్రజాశక్తితో కర్నూలు డిప్యూటీ కమిషనర్ ఎస్‌వి. రమాదేవి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



'కర్నూలు కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య పనుల కోసం రెగ్యులర్ 262 మంది, ఔట్‌సోర్సింగ్ 600కు పైగా పనిచేస్తున్నారు. 18 డివిజన్లో 52 వార్డులలో అవసరాలకు అనుగుణంగా ఉన్న సిబ్బందిని ఉపయోగించి పారిశుధ్య పనులు చేయిస్తున్నాం. తడి పొడి చెత్తను వేరు చేసి ఇచ్చే విధంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. నగరాన్ని శుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నాం.' నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ ఎస్‌వి. రమాదేవి అన్నారు. ప్రజాశక్తి ముఖాముఖిలో ఆమె అనేక వివరాలు వెల్లడించారు.

కర్నూలు నగరంలో ఎక్కడబడితే అక్కడ చెత్త వేస్తున్నారని, పరిశుభ్రంగా ఉందని అవార్డు వచ్చిన తరువాత ఎక్కడి చెత్త అక్కడే ముంటుందని ప్రజలనుంచి విమర్శలు వస్తున్నాయి. ఎందుకని?

డిసి: పారిశుధ్య పనుల కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం. రెగ్యులర్ 262 మంది, ఔట్‌సోర్సింగ్ 600కు పైగా పనిచేస్తున్నారు. వీరిపై పర్యవేక్షకులుగా సానిటరీ ఇన్‌స్పెక్టర్లు 18 మంది పనిచేస్తున్నారు. 18 డివిజన్లో 52 వార్డులలో అవసరాలకు అనుగుణంగా ఉన్న సిబ్బందిని ఉపయోగించి పారిశుధ్య పనులు చేస్తున్నాం. తడి పొడి చెత్తను వేరు చేసి ఇచ్చే విధంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. అందుకే నగరానికి పరిశుభ్రనగరంగా అవార్డు వచ్చింది. మీరు చెప్పనట్టు ఎక్కడైన చెత్త రోడ్లమీ ఉంటే తగు జాగ్రత్తలు తీసుకుంటాం.

మీ ఉద్యోగ ప్రస్థానం ఎలా సాగింది. డిప్యూటీ కమిషనర్ గా ఏ విభాగాలు చూస్తున్నారు?

డిసి: డిప్యూటీ కమిషనర్‌గా ప్రజారోగ్యం,పారిశుధ్యం, పట్టణ పేదరిక నిర్మూలన, టిడ్కో, విభాగాలు చూస్తున్నాను. మాది కర్నూలు నగరమే ...బిఎం చదువుకున్నాను. 2000 సంవత్సరంలో గ్రూప్ 2 ఉత్తీర్ణత సాధించి ఎపి సెక్రటేరియట్‌లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్‌గా పని చేశాను. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌గా 2022వ సంవత్సరం జులై 12న బాధ్యతలు చేపట్టాను.

ప్రతిరోజు ఎన్ని టన్నుల తడి పొడి చెత్త సేకరిస్తున్నారు?

డిసి: ప్రతిరోజు తడి చెత్త 11 వేల టన్నులు, పొడి చెత్త 11 వందల టన్నులు సేకరిస్తూ గార్గేయపురం డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నాం.

పారిశుధ్యం కోసం ఎన్ని వాహనాలను వినియోగిస్తున్నారు?

డిసి: ప్రధాన రహదారులు ఊడ్చేందుకు నాలుగు స్లీపింగ్ వాహనాలు, ఐదు టిప్పర్లు, 18 ట్రాక్టర్లు, ఐదు మినీ జెసిబిలు, రెండు పెద్ద జెసిబిలు, ఒకటి గాల్పర్, మూడు మొబైల్ టాయిలెట్లు, 15 పబ్లిక్ టాయిలెట్లు, 200 లోపు తోపుడు బండ్లు, 97 కెఎంసి క్లాప్ ఆటోలు ఉపయోగిస్తున్నాం.

మురుగు కాలువల్లో నుండి మురుగునీరు రోడ్లపైకి చేరుతుంది. అలా చేరకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు?

డిసి: నగరంలో కొన్ని ప్రాంతాల్లో కాలువలు లెవెలింగ్ లేకపోవడం, వీధుల్లో ఇండ్ల ముందు కాలువలు మూసివేస్తూ ర్యాంపులు ఏర్పాటు చేయడం వల్ల అక్కడ చెత్త పేరుకుపోయి మురుగునీరు రోడ్లపై చేరుతుంది. అలాంటి వాటిని గుర్తించి ఆక్రమణలను తొలగించేసి, ర్యాంపులను పగలగొట్టి మురుగునీరు సాఫీగా వెళ్ళిపోయే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

చెత్త ఎక్కడబడితే అక్కడ పడేసే వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డిసి: నగరంలో చెత్తను బయట పడేసే వారిపై నిఘా ఉంచి ఇక్కడ చెత్త వేయరాదు అని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ఆ ప్రాంతంలో శుభ్రం చేసి ముగ్గులు వేసి కొన్ని రోజులు ఆ ప్రాంతంలో పర్యవేక్షకులను ఉంచుతున్నాం. అవసరమైతే జరిమానాలను విధిస్తూ నగరాన్ని శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా మంచి ర్యాంకు సాధన కోసం నగరపాలక సంస్థ ఏం చేస్తుంది?

డిసి: నగర మేయర్ బివై. రామయ్య, కమిషనర్ ఎ. భార్గవ్ తేజ , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి ల ఆదేశానుసారం కర్నూలు నగరం స్వచ్ఛ సర్వేక్షన్‌లో రాష్ట్రంలో మొదటి స్థానంలో కర్నూలు నగరం వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వార్డు కార్పొరేటర్లకు ప్రతినెల అవార్డులను ప్రాకటిస్తున్నాం. పారిశుధ్య కార్మికుల సహకారంతో మంచి ర్యాంకు సాధించినందుకు వారిని అభినందిస్తూ అధికారులు ప్రజాప్రతినిధులు పారిశుధ్య కార్మికులతో కలిసి సహ పంక్తి భోజనాలు కూడా చేసాం. కర్నూలు నగరాభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరం ఐక్యంగా కలిసికట్టుగా నగరాన్ని అభివృద్ధి చేస్తూ, సుందర , ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం.



మార్కాపురానికి రూ.కోటితో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం కె మార్కాపురం గ్రామానికి రూ.కోటి అంచనా వ్యయంతో బిటి రోడ్డు నిర్మాణం చేస్తున్నామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం కల్లూరు మండలం కె.మార్కాపురం గ్రామానికి దాదాపు రూ.కోటి వ్యయంతో నిర్మించే రోడ్డుకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచి ఘన మద్దిలేటి, కల్లూరు మండల జడ్‌పిటిసి ఆల ప్రభాకర్ రెడ్డి, కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర రెడ్డి, సల్కాపురం సర్పంచి మద్దిలేటి, ఎంపిటిసి పర్ల అశోక్ రెడ్డి, పెద్దపాడు మాజీ సర్పంచ్ శ్రీదర్ రెడ్డి, గోకులపాడు మధుసూదన్ రెడ్డి, కొంగనపాడు కేశవరెడ్డి, పుసులూరు రామకృష్ణరెడ్డి, గ్రామ నాయకులు దొరబాబు, శ్రీనివాసులు, కృష్ణుడు, రామకృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్న మేయర్ బివై రామయ్య, తదితరులు

అవయవాలు దానం చేసి

ప్రాణాలు కాపాడాలి

ఎమ్మెల్యేలు, మేయర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అవయవాలు దానం చేసి ప్రాణాలు కాపాడాలని ఎమ్మెల్యే లు కాటసాని రాంభూపాల్ రెడ్డి, హాఫీజ్ ఖాన్ కర్నూల్ నగర మేయర్ రామయ్య పేర్కొన్నారు. జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని మేయర్ బివై.రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ప్రారంభించారు. రాజ్ విహార్ నుంచి కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. కలెక్టరేట్లో సునయన ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొని అవయ దానం చేసిన వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీవన్‌దాన్ ద్వారా అవయవాలు మార్పిడి జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి జీవన్‌దాన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అవయవాల మార్పిడిపై ప్రజల్లో విస్తృత్తమైన అవగాహన కోసం కిమ్స్ హాస్పిటల్ ముందుకు రావడం గర్వించదగిన విషయమన్నారు. ఎపి జీవన్‌దాన్ సమన్వయకర్త డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా తమ తమ వారికి అవయదానం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. అనేక మంది డయాలసిస్ మీద ఆధారపడి కిడ్నీల మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కిమ్స్ హాస్పిటల్ సిఇఒ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కిమ్స్ హాస్పిటల్ కర్నూలులో ఇప్పుడు అవయవాల మార్పిడి జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 14 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు జరిగాయన్నారు. అందులో 12 లైవ్ ఆర్గాన్ డోనర్ ద్వారా రెండు జీవన్‌దాన్ ద్వారా అవయవాలు వచ్చాయని తెలిపారు. త్వరలో లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయనున్నట్లు పేర్కొన్నారు.. కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ డాక్టర్లు యురాలజిస్ట్ డా. మనోజ్‌కుమార్, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అనంతరావు, హాస్పిటల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



యుటిఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన

రాందేవ్ బాబాపై చర్యలు తీసుకోవాలి

- యుటిఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన రాందేవ్ బాబాపై చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎం.జయరాజు మాట్లాడారు. సమాజంలో మహిళల పట్ల గౌరవంగా ఉండాల్సిన వ్యక్తి రాందేవ్ బాబా అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాందేవ్ బాబాకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి నాయకులు శ్రీదేవి విజయమ్మ రాణమ్మ మాధవి లత, జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్ గౌరవాధ్యక్షుడు మారెప్ప, జిల్లా కార్యదర్శులు నవీన్ పాటి, యెహోషువ, మద్దిలేటి ప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడా మైదానాల ప్రవేటికరణ దుర్మార్గం: డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

క్రీడా మైదానాలను ప్రయివేటీకరణ చేయడం దుర్మార్గమని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ అన్నారు. ఆదివారం కర్నూలు నగరంలోని చెన్నమ్మ సర్కిల్ సూర్యనారాయణ భవనంలో డివైఎఫ్ఐ న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో క్రీడా మైదానాలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కార్యదర్శి నగేష్ న్యూ సిటీ అధ్యక్ష కార్యదర్శులు దను, హుస్సేన్ బాష, నాయకులు సూరి సుంకన్న భాస్కర్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే స్టేడియాల ప్రవేటీకరణ ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి ఆదుకోవాలన్నారు. పోయి క్రీడా మైదానాలతో వ్యాపారం చేయడం క్రీడాకారులకు ప్లే అండ్‌పే ను ప్రవేశపెట్టడం, ఇండోరు సిమ్మింగ్ పూల్స్ యోగా కేంద్రాలను షటిల్ టెన్నిస్ తదితర ఇండోర్ స్టేడియాలను ప్రభుత్వం ప్రవేటీకరణ చేయడం దుర్మార్గమని తెలిపారు. తక్షణమే శాప్ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.



కర పత్రాలను విడుదల చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

రూ.45 లక్షలతో గౌడౌన్ ఏర్పాటు

ప్రజాశక్తి తుగ్గలి : మండలం పరిధిలోని పెండేకల్ గ్రామ సమీపంలో రూ.45 లక్షలతో సొసైటీ క్రింద రైతులకు ఉపయోగపడే గౌడౌన్‌ను నిర్మిస్తున్నట్లు మారెళ్ళ అశోక సొసైటీ చైర్మన్ అట్లా గోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన వేలేకరులతో మాట్లాడుతూ తుగ్గలి మండలం పరిధిలోని మారెళ్ళ అశోక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులు పండించిన పంటలను నిలువ ఉంచేందుకు భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 4000 క్వింటాళ్లు నిలువ ఉండేందుకు జిల్లా సహకార సంఘం ద్వారా భవనాలు మంజూరయ్యాయి అన్నారు. రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిలువ ఉంచుకుంటామన్నారు. అందుకోసమే ఈ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. సహకార పరపతి సంఘం సిసిఒ నాయుడు, కార్యదర్శి మధు పాల్గొన్నారు.



చైర్మన్ అట్లా గోపాల్ రెడ్డి

హీరో కృష్ణ సంస్మరణ సభ

ప్రజాశక్తి -కర్నూలు కల్చరల్

ఇటీవల అస్తమించిన సూపర్ స్టార్ కృష్ణ సంస్మరణ సభ లలితకళాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి అధ్యక్షులు పత్తిఓబులయ్య, సమితి సభ్యులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కృష్ణ నటించిన అల్లూరి సీతారామరాజు సినిమాను ఉచితంగా ప్రదర్శించారు.



నివాళి అర్పిస్తున్న పత్తిఓబులయ్య

ఎన్ఇపితో విద్యా వ్యవస్థను నాశనం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నూతన విద్యా విధానాన్ని అమలు చేయడం అంటే విద్యా వ్యవస్థను నాశనం చేయడమేనని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహ అన్నారు. ఆదివారం కర్నూలు నగరంలోనీ కార్మిక కర్షక భవన్‌లో ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర మహాసభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ డిసెంబర్ 2న ఎమ్మిగనూరు పట్టణంలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ 46వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులను కోరారు. పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా పరీక్షలు ఏ రకంగా రాయాలని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, విద్యార్థులందరూ ఐక్యమై పోరాడాలని కోరారు. అనంతరం నూతన కర్నూల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులుగా అమర్ బాబు సాయి ఉదయ్ ఉపాధ్యక్షులుగా నరసింహ, అప్ప, శివ సహాయ కార్యదర్శులుగా అబూబకర్, భాస్కర్, మహేష్ మరో 12 మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ సిటీ కమిటీ సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడే కమిటీగా పనిచేయాలన్నారు.



మాట్లాడుతున్న టి.నరసింహా



ప్రజాశక్తి వార్షికోత్సవ సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేవాయి, విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న గౌస్ దేశాయి, నరసింహా

పేదల పక్షపాతి ప్రజాశక్తి

ప్రజాశక్తి ఎడిషన్ వార్షికోత్సవ సభలో డి.గౌస్ దేవాయి

ప్రజాశక్తి - కర్నూలు జిల్లా పరిషత్

పేదలు, శ్రమజీవులు, కళాకారుల పక్షాన నిలబడేది ప్రజాశక్తి మాత్రమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ పేర్కొన్నారు. ఆదివారం జరిగిన ప్రజాశక్తి కర్నూలు ఎడిషన్ వార్షికోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిబ్బంది ఐక్యంగా పని చేసి ముందుకు నడిపిస్తున్నారని, అది కుటుంబ సభ్యుల సహకారం వల్లే సాధ్యం అవుతోందని తెలిపారు. అందరూ కొంత సమయాన్ని సమాజ బాగు కోసం ఆలోచించాలన్నారు. సమాజంలోని రుగ్మతలకు వ్యతిరేకంగా నిలవాలంటే చాలా మనోధైర్యం అవసరమన్నారు. ప్రజాశక్తి మేనేజర్ ప్రజాశక్తి టి.నరసింహా మాట్లాడుతూ ప్రజాశక్తికి ఉద్యోగులే యాజమాన్యం అని, కుటుంబ సభ్యులే ప్రజాశక్తికి అండ అని, మరింత తోడ్పాటును అందించాలని కోరారు. సభకు డెస్క్ ఇంఛార్జి పానుగంటి చంద్రయ్య అధ్యక్షత వహించారు. అనంతరం వివిధ ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు, ఎడిషన్ కమిటీ సభ్యులు ఎం.మంగయ్య, ఎంయు.వినయ్ కుమార్, ఇ.ఎల్లా గౌడ్, అకౌంటెంట్ జయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలులో కెవిపిఎస్ విస్తృ ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ :

కర్నూల్, ఆంధ్ర రాష్ట్ర తొలి రాజధాని నగరం , పోరాటాల పురిటి గడ్డ మన కర్నూలు జిల్లాల నేటికీ దళితులపై కొనసాగుతున్న అంటరానితనాన్ని రూపుమాపే ప్రయత్నంలో భాగంగా ప్రజలను చైతన్య పరిచి ప్రతిఘటన పోరాటాల ద్వారా కుల వివక్షతను సమూలంగా రూపుమాపాలని అహర్నిశలు కషి చేస్తున్న కెవిపిఎస్ రాష్ట్ర మహాసభలు నవంబర్ 28, 29 కర్నూల్లో జరుగుతున్న సందర్భంగా ప్రధానమైన దళిత పేటలను ఎంపిక చేసుకుని ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా బుధవార్ పేట ,జోహరాపురం, ఎల్‌జిఎస్ నగర్, సాయిబాబా సంజీవయ్య నగర్, కండేరి, ఒడ్డగేరి ,ఎర్ర బురుజు, బాపూజీ నగర్, బంగారు పేట, దండగిరి తదితర ప్రాంతాలలో మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కర్నూలు జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో దళితులను ఈనాటికి గుడి మెట్లు ఎక్కనివ్వడం లేదని, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతున్నదన్నారు. ఈ వివక్షతను రూపుమాపడానికి జిల్లాలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రతిఘటన కార్యక్రమాలు నిర్వహించి నప్పటికీ పోలీస్ అధికారులు పట్టీ పట్టనట్టుగా వ్యవహరించడం వల్ల వివక్షత ఇంకా కొనసాగు తుందన్నారు.

కర్నూలు నగరం లాంటి చోట దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదని, అందుకే వివక్షతను రూపుమాపుట నాలుగో మహాసభలో చర్చించి తగు నిర్ణయాలు చేయుట కొరకు కర్నూలు వేదికగా 4వ రాష్ట్ర మహాసభలు నిర్వహి స్తున్నామన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని దళితవాడలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నవంబర్ 28 మధ్యాహ్నం 11 గంటలకు కర్నూలు పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ నందు జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.



పాటల ద్వారా ప్రచారం చేస్తున్న పిఎన్ఎం కళాకారులు

చాగంటికి గురజాడ పురస్కారం తగదు

సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



ఆధ్యాత్మిక ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావుకు గురజాడ పురస్కారం ఇవ్వడం సముచితం కాదని, గురజాడ తన రచనలతో సమాజపురోభివద్ధికి బాటలు వేశారని, చాగంటి అశాస్త్రీయమైన ఆధ్యాత్మిక ప్రసంగాలతో ప్రజలను మూఢత్వం వైపు మళ్ళిస్తున్నారని ఇది దేశానికి ప్రమాదమని సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ అన్నారు. ఆదివారం కర్నూలులో ఆయన విలేకరులతో మాట్లాడారు. చాగంటి, గరికపాటి, రామ్‌దేవ్‌బాబాలు మనువాదానికి ప్రతినిధులని, ఈ దేశం లౌకికత్వానికి ప్రతిబింబమని అటువంటి వారి ప్రసంగాల వల్ల దేశం ప్రగతికి దూరమౌతుందన్నారు. గురజాడ అనాటి సమాజంలో అసమానతల్ని, వివక్షని, సాంఘికదురాచారాలని, మూఢత్వాన్ని తూర్పారబట్టి రచనలు చేశారని అన్నారు. వాళ్ళకేవిధమైన పురస్కారాలిచ్చినా తమకు అభ్యంతరం లేదని, కానీ గురజాడ పేరుతో ఇచ్చే పురస్కారానికి చాగంటికి అర్హతలేదన్నారు. సామ్యవాద సమాజాన్ని కోరుకునే ఏ ఒక్కరూ ఈ నిర్ణయాన్ని అంగీకరించరని ఈ పురస్కారాన్నివ్వడం తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 30న జరిగే గురజాడ 107వ వర్ధంతి సభల్లో తమ నిరసనను తెలియజేస్తున్నామన్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గరికపాటి, రామ్‌దేవ్ బాబాలు మహిళాలోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

హెచ్ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఓంకార్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా జి.ఓంకార్ యాదవ్ ఎన్నికయ్యారు. ఆదివారం కర్నూలులో జరిగిన ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక నిర్వహించారు. కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా ఉన్న జి.ఓంకార్ యాదవ్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కర్నూలు జిల్లా సంఘం నేతలు నారాయణ లతోపాటు పలువురు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

యనగండ్లలో వాగును తలపిస్తున్న రోడ్డు

కానరాని ప్రాథమిక చర్యలు- నెలలుగా ప్రజల పాట్లు

ప్రజాశక్తి-సి బెళగల్ : మండలంలోనీ యనగండ్ల గ్రామంలో డీలర్ రాజు ఇల్లు మొదలుకొని ఊరి చివరి వరకు సుమారు అరకిలోమీటర్ మేర సి సి రోడ్డు వాగును తలపిస్తున్నది. సిసి రోడ్డును వేసిన వేళలో పక్కలకు మురుగుకాలవలు వేయడంలో అధికారులు పూర్తిగా అలసత్వం వహించారు. ఫలితంగా మురుగు నీరు సిసి రోడ్డుపైనే ప్రవహిస్తుండగా అడుగు పెడితేనే ఇళ్లకు చేరుకొంటారు. అడుగు తీస్తేనే అవసరాలు తీరతాయి. అర కిలోమీటర్ మేర సిపి రోడ్డుకు ఆనుకోని సుమారు 250 ఇల్లు ఉన్నాయి. ఈ మురుగును దారిమళ్లించటానికి అవకాశం లేనందున అధికారులు కనీసం ప్రాథమిక చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. ఇక్కడే నెలలుగా స్థానికులు, స్థానికేతరులు పలువురు రాకపోకలతో పాట్లు పడుతున్నారు.



వీధి పశువులను వణికిస్తున్న లంపి స్కిన్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలోని వీధి పశువులను లంపిస్కిన్ వ్యాధి వణిస్తోంది. సాధారణ పశువులకు యజమానులు టీకాలు వేయించారు. అయితే వీధి పశువులను మాత్రం అటు అధికారులు కానీ, కాలనీల్లో ఉన్న సాధారణ ప్రజలు కానీ, స్వచ్ఛంద సంస్థలు కానీ పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దీంతో వీధి పశువులు లంపి స్కిన్ వ్యాధి భారిన పడి చర్మంపై దద్దర్లు, రక్తంతో కూడిన కురుపులు కనిపిస్తున్నాయి. ఆదోనిలో మహాయోగి లక్ష్మమ్మ దేవత ఇతర దేవతల మొక్కు పేరుతో పశువులను వదలడం ఆనవాయితుగా వస్తోంది. ఆ పశువులు వీధులు వెంబడి తిరుగుతూ వీధి పశువులుగా వందల సంఖ్యలో ఉన్నాయి. రోడ్లు, మైదానాలే వాటి ఆవాసాలుగా ఉన్నాయి. లంపి లక్షణాలు ఉన్న పశువులు వీధుల్లో యథేచ్ఛగా తిరుగుతున్నాయి. దీనితో వ్యాధి త్వరగా వ్యాప్తి చెందుతు ఉంది. కొన్ని పశువులయితే మేత మేయక ఉన్నచోట నుండి కదలక ఆ చేతనంగా పడి ఉన్న దశ్యాలు ఉన్నాయి. పశువుల డాక్టర్లు స్పందించి అర్బన్ ప్రాంతాలలో సచివాలయాలు వారిగా పశువులకు టీకాలు వేసి ప్రాణాంతక వ్యాధి నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. వ్యాధి తీవ్రతను దష్టిలో పెట్టుకొని పశువుల సంతను కొన్ని రోజులు అధికారులు వాయిదా వేశారు. అయితే ఇటీవల తిరిగి సంత నిర్వహించడంతో వందల పశువులు ఒకే చోట చేరడం వల్ల వ్యాధి తీవ్రత కు కారణమై ఉంటుందని పలువురు చెబుతున్నారు.



వీధిలో తిరుగుతున్న వ్యాధి లక్షణాలు ఉన్న పశువు

యథేచ్ఛగా.. మాంస విక్రయాలు

ఆదోని పట్టణంలో పశువులకు లంపి స్కిన్ డిసీజ్ వ్యాప్తి చెందుతున్న మాంసపు విక్రయాలు అలానే జరుగుతున్నాయి. చర్మంపైన మాత్రమే కాదని వ్యాధి తీవ్రత కండరాలు, మాంసపులో కూడా ప్రభావం ఉంటుందని పశువైద్యులు చెబుతున్నారు. ఆదోని పట్టణంలో మాత్రం బుడ్డి కల్ ఇతర ప్రాంతాలలో పశువుల మాంసము యథేచ్ఛక విక్రయాలు సాగుతున్నాయి. అటువైపు మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని స్థానికులు చెబుతున్నారు. వ్యాధి పశువుల మాంసం కూడా విక్రయించే అవకాశాలు ఉన్నాయని తినేవారు రోగాల బారిన పడే అవకాశం లేకపోలేదని, అయితే అందుకు సంబంధించిన ప్రమాణాలు పాటించాలని వైద్యులు చెబుతున్నారు. ముందస్తు చర్యగా వ్యాధి నివారణకు పశుసంవర్ధక, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

స్థానికులు సహకరిస్తే
వీధి పశువులకు వ్యాక్సిన్ వేస్తాం

-పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటరమణ

ఆదోని సబ్ డివిజన్లో ఒక లక్ష 30 వేల పశువులకు సరిపడు లంపి వ్యాధి నిరోధక టీకా అందుబాటులో ఉంది. ఆదోని పట్టణంలోనే వీధి పశువులకు కావలసిన టీకా వేసేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నాము. అయితే స్థానికులు సహకరించాల్సిన అవసరం ఉంది. పశువులు అక్కడక్కడ ఉండడం వల్ల టీకా వేయడం ఇబ్బందిగా ఉంది. స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకు వస్తే పశుసంవర్ధక శాఖ తరపున టీకాలు వేయడానికి సిబ్బందిని కేటాయిస్తాం.



బాధిత కుటుంబానికి ఎల్ఓసి ధ్రువపత్రాని అందజేస్తున్నా మంత్రి గుమ్మనూరు జయరాం

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి

- మంత్రి గుమ్మనూరు జయరాం

- రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారి వైద్యానికి రూ. 11 లక్షల సాయం

ప్రజాశక్తి-ఆలూరు

రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకు ప్రభుత్వం కృషి ఎనలేనిదని, అందులో భాగంగానే రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారిని ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివారం చింతకుంట గ్రామానికి చెందిన ఉప్పర ఉదయ్ కుమార్ అనే చిన్నారికి గత కొంతకాలంగా ప్రాణాలతో పోరాడుతూ ఎముకల మూలుగులో రక్తం ఉత్పత్తి లేని చిన్నారికి చికిత్స కొరకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తల్లితండ్రులు స్థానిక నాయకులతో మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి స్పందించి సిఎం దృష్టికి తీసుకెళ్లి సిఎంఆర్ ఎఫ్ ద్వారా రూ.11 లక్షల మంజూరు చేసిన ఎల్ఓసి ధ్రువపత్రాని క్యాంప్ కార్యాలయంలో బాధితులకు మంత్రి అందజేశారు. హైదరాబాద్లో చికిత్స పొందుతున్న ఉదయ్ కుమార్కు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి జయరాం తెలిపారు. ఉదయ్ కుమార్ తల్లితండ్రులు మాట్లాడుతూ వైద్యానికి అయ్యే ఖర్చుకు సహకరించిన మంత్రి జయరాంకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



అంబేద్కర్ సర్కిల్లో నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ నాయకులు

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్పై చర్యలు తీసుకోవాలి

- డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆలూరు

విద్యార్థుల దగ్గర అక్రమ వసూలు చేస్తున్న ఆలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శిమైన, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు గిరిమూర్తి అన్నారు. ఆదివారం డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు గోవర్ధన్ అధ్యక్షతన అంబేద్కర్ సర్కిల్లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటర్న్షిప్కు విద్యార్థులు ఏ కంపెనీకి లేదా ఏ వ్యక్తికి డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదని సంబంధిత అధికారులు తెలుపుతున్నా.. ఆలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక్కొక్క విద్యార్థి ద్వారా రూ.1,500 చొప్పున వసూలు చేయడం జరిగిందన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లావ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పంపపతి, ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి నీలకంఠ నాయక్, మండల నాయకులు నరసింహ,వెంకట్,లింగమూర్తి పాల్గొన్నారు.

ఆదోనిలో ఎన్సిసి దళం భారీ ర్యాలీ

ప్రజాశక్తి - ఆదోని

75వ ఎన్సీసీ డే సందర్భంగా పట్టణంలోని పాఠశాలలు, కాలేజీల ఎన్సీసీ విద్యార్థినీ విద్యార్థులు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి 500 మందిక్యాడెట్స్ ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. కళాశాల సెక్యూరిటీ కరస్పాండెంట్ సీఏబి దైవాదినం రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ పి మురళీమోహన్ రెడ్డి, మున్సిపల్ స్కూలు హెచ్ఎం మల్లికార్జున ఫయాజ్ అహ్మద్, మాజీ ఎన్సీసీ ఆఫీసర్ ఎం అయ్యప్ప, ప్రస్తుత కళశాల ఎన్సీసీ ఆఫీసర్ క్యాప్టెన్ గోవిందు, హెచ్ ఈరన్న, ఎన్సీసీ ఆఫీసర్లు అనీల్ కుమార్, యల్లప్ప, రవి కుమార్, సుధాకర్ బాబు, రమేష్ నాయుడు ర్యాలీని పర్యవేక్షించారు.



ఆదోని వీధుల్లో కొనసాగిన ఎన్సిసి ర్యాలీ

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : కెవిపిఎస్

ప్రజాశక్తి - ఆదోని

కర్నూలులో ఈనెల 28, 29 తేదీల్లో జరిగే కెవిపిఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అంజి, నాగేంద్ర, విజయ్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆదోనిలో నీలి బెలున్స్తో అంబేద్కర్ విగ్రహం ముందు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 28న ఉదయం 10 గంటలకు కర్నూలులో వేలాది మందితో నీలి కవాతు, డప్పు కళాకారుల ప్రదర్శన జరుగుతుందన్నారు. సభకు ముఖ్య అతిథిగా దళిత శోషణ్ ముక్తి మంచ్ జాతీయ అధ్యక్షులు, కేరళ రాష్ట్ర దళిత, గిరిజన, బలహీన వర్గాల మైనారిటీల సంక్షేమ మంత్రి కె రాధాకృష్ణన్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, మేధావులు పాల్గంటారని తెలిపారు. నేడు దేశంలో రాజ్యాంగం మనువాద, మతోన్మాద, ఉన్మాద ప్రమాదంలో పడిందన్నారు. దీన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడటం, హక్కుల సాధన కోసం జరుగుతున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు వీరేష్, వెంకటేష్, లక్ష్మన్న, తిప్పన్న, గౌస్ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం ముందు బెలూన్లు ప్రదర్శించిన నాయకులు

మహనీయుల సూక్తులు ప్రేరణ దిక్సూచీకాలు

- విశ్రాంత తహశీల్దారు శేక్షావలి

ప్రజాశక్తి - ఆదోని

మహనీయులు జీవితానుభవాలను రంగరించి చెప్పిన సూక్తులు ప్రేరణనిచ్చి దిక్సూచీలా మనల్ని నడిపిస్తాయని విశ్రాంత తహశీల్దారు శేక్షావలి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆది భారతీయ సామాజిక సేవా సమితి కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు జగన్నాథం రచించిన మహనీయుల మహితోక్తులు పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల బసప్ప మాట్లాడుతూ మాటే మంత్రమని, మాటే మనిషికి నిజమైన అలంకారమన్నారు. పుస్తక రచయిత కడివెళ్ళ జగన్నాథం మాట్లాడుతూ తనకు పుస్తకపఠనం అంటే ఎంతో ఆసక్తి అని, తాను సేకరించిన సూక్తులు పుస్తకరూపంలో తీసుకొచ్చానన్నారు. ఈ సభలో సీనియర్ కవులు సవ్వప్ప ఈరన్న మాట్లాడుతూ అక్షరానికి అంతం లేదని, కవులు రాసిన భావాలు శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. ఈ సందర్భంగా వక్తలు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత, రచయిత జగన్నాథం సేవలను కొనియాడారు. ఆది భారతీయ సామాజిక సేవా సమితి నాయకులు రచయిత జగన్నాథంను, ఉపాధ్యాయ శతకకర్త ఆవుల బసప్పలను ఘనంగా సన్మానించారు. తనకు ప్రేరణనిచ్చిన ఉపాధ్యాయురాలు గార్లపాటి జోజమ్మను రచయిత సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు గోపాల్,జనార్ధన,ఈరప్ప, సమితి సభ్యులు అమల్ నాథం, తిప్పన్న, డాక్టర్ బాలస్వామి, గోపాల్, మహదేవప్ప, ఈరప్ప, అంజనప్ప, భాస్కర్, మాధన్న, రామాంజినేయులు, నరసప్ప, సోమేషు, నల్లారెడ్డి పాల్గొన్నారు.



పుస్తక ఆవిష్కరణ చేసిన కవులు

లక్ష్మీకాంత కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే సాయి

ప్రజాశక్తి - ఆదోని రూరల్

మండిగిరి వైసిపి నాయకుడు ముకుంద సతీమణి అనారోగ్యంతో హైదరాబాద్లోని మాదాపూర్ యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, సతీమణి లలితమ్మ, వైసిపి యువ నాయకుడు,జయమనోజ్ రెడ్డి,హైదరాబాద్లోని మాదాపూర్ యశోద హాస్పిటల్కు వెళ్లి విమర్శించి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సంబంధిత వైద్య సిబ్బందిని మరింత మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం వైసిపి నాయకులు పెద్దహరివాణం లక్ష్మీకాంత్ వృత్తి రీత్యా హైదరాబాదులో నివాసముంటున్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు నివాసానికి వెళ్లి లక్ష్మీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. దీంతో లక్ష్మీకాంత కుటుంబ ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికి కుటుంబ సభ్యులు అంతా ఆనందం వ్యక్తం చేశారు.



ముకుంద సతీమణిని పరామర్శించిన ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి



జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డి చంద్రశేఖర్ను అభినందిస్తున్న దృశ్యం

బిజిడికెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా డి.చంద్రశేఖర్

- పలువురు అభినందనలు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

బిజిడికెఎస్ (భారతీయ గ్రామీణ డాక్ ఖర్మచారి సంఘ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా (అల్ ఇండియా సెక్రటరీ) డి.చంద్రశేఖర్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 26, 27 తేదీల్లో అయోధ్యలో జరిగిన ఆఖిల భారత జాతీయ మహాసభలలో సభ్యుల ఆమోదంతో ఎన్నికయ్యారు. చంద్రశేఖర్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా పని చేస్తున్నారు. ఈయన రాష్ట్రంలోని కర్నూలు జిల్లా కోసిగి సబ్ పోస్టాఫీసు నందు 1994 నుంచి ఎబిపిఎంగా పనిచేస్తున్నాడు. ఈయన డి.శేషప్ప, లక్ష్మి దంపతులకు 1973న కోసిగిలో జన్మించారు. ప్రస్తుత జియస్ సురేంద్ర కుమార్ మిశ్రా నుండి బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా అల్ ఇండియా సెక్రటరీగా ఎన్నికైన చంద్రశేఖర్ను తపాలా ఉద్యోగులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.





బోరు వేపిస్తున్న మాజీ సర్పంచ్ శేషిరెడ్డి

ఎమ్మెల్యే సహకారంతో తాగునీటి బోరు ఏర్పాటు

ప్రజాశక్తి - ఆదోని రూరల్

మండగిరి గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి సహకారంతో తిరుమల నగర్ కొట్టాల్లో నూతన బోరు వేపించినట్లు మండగిరి మాజీ సర్పంచ్, వైసిపి జిల్లా కార్యదర్శి శేషిరెడ్డి తెలిపారు. అనంతమైన మాట్లాడుతూ కొట్టల వాసులకు తాగునీరు ఇబ్బంది ఉండడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించి నూతన బోరు వేయడం జరిగిందన్నారు. బోరు రెండించులు నీళ్ల పడ్డంతో కొట్టాల వాసులు హర్ష వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ వాటర్ వర్కర్ బసవరాజు, అంగన్వాడీ టీచర్ పుష్పవతి పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న మల్లప్ప

సచార్ కమిటీ నివేదిక అమలు చేస్తాం : జనసేన

ప్రజాశక్తి - ఆదోని

జనసేన పార్టీ అధికారంలో వస్తే సచార్ కమిటీ నివేదికను అమలుచేసి మైనార్టీల ఆర్థిక, సామాజిక స్థితిగతులను మెరుగుపరుస్తామని జనసేన పార్టీ ఆదోని నియోజకవర్గ ఇన్ఛార్జీ మల్లప్ప అన్నారు. ఆదివారం పట్టణంలోని ఖాజీపుర, మదీనా మసీదు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దుల్హన్ పథకంలేక, రుణాలు అందక, మైనార్టీ ప్రాంతాల్లో డ్రైనేజీ, తాగు నీరు తదితర సమస్యలతో బాధపడుతున్నట్లు మైనార్టీలు మల్లప్ప దృష్టికి తీసుకొచ్చారు. మల్లప్ప మాట్లాడుతూ కొంత మంది ధనిక మైనార్టీలను వెంటపెట్టుకొని వారికి నామినేటెడ్ పదువులిచ్చి మొత్తం మైనార్టీలు బాగుపడ్డారని చెప్పుకోవడం శోచనీయమన్నారు. అనంతరం 25 మైనార్టీ కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు.

అడ్డ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

- అధ్వానంగా రామదుర్గం, నేమకల్లు, కుందన గుర్తి గ్రామాల రోడ్లు

- కంకర తేలి గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు

ప్రజాశక్తి - చిప్పగిరి

మెయిన్ రహదారి నుంచి గ్రామాలలోకి పోవు అడ్డరోడ్లన్నీ కూడా కంకర తేలి గుంతలు మయంగా మారాయి. దీంతో ఆయా గ్రామాల వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. రామదుర్గం బస్సు స్టేజి నుంచి గ్రామంలోకి వెళ్ళు రహదారి, నేమకల్లు బస్ స్టేజి నుంచి సంఘాల గ్రామంలోకి వెళ్ళు వరకు, అలాగే కుందన గుర్తి అడ్డరోడ్డు ఇవన్నీ కూడా నడవడానికి కూడా ఇబ్బందిగా మారాయని ప్రజలు తెలుపుతున్నారు.

రాత్రి సమయంలో బస్సు దిగి గ్రామంలోకి వెళ్లాలంటే ఈ కంకర గుంతలు పడిన రోడ్డులో నడవాలంటే ఎక్కడ పడిపోతామో అని భయమేస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజల విన్నపం మేరకు కొంతమంది సర్పంచులు తాత్కాలికంగా గ్రావెల్ వేయించారు. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు తమ గ్రామాలకు వెళ్ళు అడ్డరోడ్లను మరమ్మతులు చేపట్టాలని ప్రజలు తెలిపారు.



కంకర తేలిన గ్రామాలకు వెళ్ళు అడ్డరోడ్లు

ఆదోనిలో సిఎం కప్ జగనన్న క్రీడా సంబరాలు

ప్రజాశక్తి - ఆదోని

ఏపీ సీఎం కప్ జగనన్న క్రీడా సంబరాలు-2022లో భాగంగా ఆదివారం నాడు ఆదోని నియోజకవర్గం క్రికెట్ సెలక్షన్స్ పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ దైవాదినం రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రికెట్ ఎంపికను ప్రారంభించారు. సెలెక్షన్స్కు ఆదోని నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి దాదాపు 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు హెచ్ఎంవై స్వామి, కంబి రెడ్డి, ఆదోని నియోజకవర్గం ఏపీ సీఎం కప్ కోఆర్డినేటర్ నర్సయ్య, ఆదోని తాలూకా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటేష్, క్రికెట్ కోచ్ బాలాజీ, సీనియర్ క్రికెటర్ సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు ఈరన్న, సాబీర్ అహ్మద్, రామదాసు పాల్గొన్నారు.



ఎంపికైన వారిని అభినందించిన కరస్పాండెంట్

బెంబేలెత్తిస్తున్న వీధి కుక్కలు

- బయటకు వెళ్లాంటే బయడుతున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కలు బెంబేలేతిస్తున్నాయి. గ్రామస్తులు బయటకు వెళ్లాలంటే కూడా భయపడాల్సి వస్తోంది. మండల పరిధిలోని హోళగుందతో పాటు ఎల్లార్తి, వందవాకిలి గజ్జల్లి, హెబ్బటం, సులువాయి, తదితర గ్రామాలలో ఏ వీధిలోకి వెళ్లిన కుక్కల దండుతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీధుల్లో మంచి కుక్కలు, పిచ్చి కుక్కలు కలిసి తిరగడంతో కుక్కల నుండి ఎలా తప్పించుకోవాలో గందరగోళ పరిస్థితి నెలకొంది. అదమరిసి తిరిగితే అంతే కుక్క కాటుకు బలి కాక తప్పదు అన్న రీతిలో వీధి కుక్కలు ఉన్నాయి. రాత్రి 8 దాటితే టూ వీలర్పై వెళుతున్న వారిని వెంటాడి కొరికే ప్రయత్నం చేస్తున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

అత్యవసర సమయంలో కాలినడకతో బయలుదేరితే వెంటపడి పరిగెత్తుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. హోళగుంద మేజర్ గ్రామపంచాయతీ అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి కాపాడలని ప్రజలు కోరుతున్నారు.



నడి రోడ్డుపై గుంపులుగా వీధి కుక్కలు



పాఠశాల వద్ద వీధి కుక్కలు

తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

కార్తీక మాసం పూజ సందర్భంగా కుప్పగల్ గ్రామస్తులు ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ మీనాక్షి నాయుడు కుప్పగల్ తిమ్మప్ప స్వామిని ఆదివారం దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయ మార్యాదలతో స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే డణాపురం గ్రామంలో కార్తీకమాసలు చివరి రోజు సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో గీతవాణి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగస్వామి నాయుడు, రంగన్న,మారుతి నాయుడు,బాబు నాయుడు, బుద్ధారెడ్డి,తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, వెంకటేష్, అల్తాఫ్,శేష్ రెడ్డి, జయరాం,మల్లికార్జున,గ్రామ నాయకులు, షణ్ముఖ,వెంకటేష్, ఈరన్న,గోవర్ధన్, హనుమంతు, రవి పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - పెద్దకడబూరు

పెద్దకడబూరు మండలంలోని జాలవాడి గ్రామంలో భారత రాజ్యాంగం దినోత్సవం వేడుకలు బీఎస్పీ మంత్రాలయం నియోజక వర్గం ఇన్చార్జ్ సామేలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎర్రన్నలు పాల్గొన్నారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బిఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతిపెద్ద రాజ్యాంగం అని తెలిపారు. ప్రస్తుత కాలంలో భారతదేశంలో భారత రాజ్యాంగము ప్రమాదంలో పడిందన్నారు. కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వము భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి బాబాసాహెబ్ కల్పించిన అందరికీ సమాన హక్కులను కాలరాసి భారతదేశ జనాభాలో ఒక శాతం ఉన్న బ్రాహ్మణ మనువాద సంపన్న వర్గాలకే సర్వహక్కులు, అధికారాలను కల్పించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ఒక్కొక్కటిగా తీసివేసి తద్వారా హిందూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేసి ఈ దేశంలో ఉన్న ఆది ద్రవిడులైన శూద్రులు ,అతిశూద్రులను దిగువ తరగతి పౌరులుగా మార్చి వారికి ఎటువంటి హక్కులు లేకుండా చేసే విధంగా కొత్త రాజ్యాంగానికి రూపకల్పన చేసి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలను బానిసలుగా మార్చే కుట్రలు చేస్తున్నదన్నారు. కావున భారతదేశంలో నూటికి 85 శాతం జనాభా కలిగిన బహుజనులందరూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలందరూ కూడా బిజెపిని రానున్న 2024 ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పి భారత రాజ్యాంగాన్ని అందులో మనకు కల్పించిన సర్వహక్కులు అన్నిటిని పరిరక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసేపు, ఆరోను, ఈరన్న, ఏసంతప్ప, సుధాకర్, చార్లెస్, నరసన్న, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

చేనేత కార్మిక సమస్యలపై 15న ధర్నాలు

- జయప్రదానికి ఏపి చేనేత కార్మికసంఘం పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 15న అన్ని జిల్లా చేనేత జౌళి కార్యాలయాల ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ కోరారు. విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేనేతపై జిఎస్‌టిని విధించడం సరైంది కాదని అన్నారు. వంద శాతం పట్టునూలు ధరలను పెంచడంతో చేనేత రంగం తీవ్రసంక్షోభంలోకి పోయిందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం కూడా చేనేత కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తోందని విమర్శించారు. షెడ్ కార్మికులకు నేతన్న పథకాన్ని వర్తింపజేయకపోవడం సరైంది కాదని అన్నారు. చేనేత కార్మికులకు కేంద్రబడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు, రాష్ట్ర బడ్జెట్‌లో వెయ్యి కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. చేనేతకు వున్న 11రకాల రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. హెల్త్‌కార్డులను పునరుద్ధరించాలని అన్నారు. డిసెంబర్ 15న అన్ని జిల్లా జౌళి, చేనేత కార్యాలయాల ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పాలా రామాంజనేయులు, నాయకులు కట్టా శివదుర్గారావు, వాసా గంగాధరరావు, కామర్తి రాజు పాల్గొన్నారు.

ఒపిఎస్‌ను అమలు చేయాల్సిందే..

- శ్రీకాకుళంలో సంతకాల సేకరణ
- పశ్చిమగోదావరిలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దు చేయాలని, ఒపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆదివారం పలు చోట్ల నిరసనలు తెలిపారు. శ్రీకాకుళంలో సంతకాల సేకరణ, పశ్చిమ గోదావరి జిల్లాలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. శ్రీకాకుళంలోని రైతు బజారు వద్ద చేపట్టిన సంతకాల సేకరణలో ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ కార్పొరేట్లకు లాభాన్ని చేకూర్చే, ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం చేకూర్చే సిపిఎస్, జిపిఎస్ విధానాలను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అయ్యాక జగన్మోహన్‌రెడ్డి తుంగలో తొక్కారన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయకపోగా సిపిఎస్ రద్దు చేయాలని ఉద్యమిస్తున్న ఉపాధ్యాయులపై కేసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, పంజాబ్‌తోపాటు మరి కొన్ని రాష్ట్రాల్లో సిపిఎస్‌ను రద్దు చేస్తామని చెప్పి, విధివిధానాలను రూపొందిస్తూ చట్టాలు చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్ అమలు కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో 10కె వాక్ పేరిట ర్యాలీ నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రకాశం చౌక్, కొత్త బస్టాండ్, అన్నపూర్ణ థియేటర్ రోడ్డు, పోలీస్ బొమ్మ సెంటర్, ప్రకాశం చౌక్, అంబేద్కర్ సెంటర్, గాంధీ సెంటర్, నటరాజ్ థియేటర్ రోడ్డు మీదగా నుంచి తిరిగి యుటిఎఫ్ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి మాట్లాడుతూ.. తాను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్‌ను రద్దు చేస్తానని సిఎం జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారం చేపట్టి మూడున్నరేళు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీ అమలుకు నోచుకోకపోవడం శోచనీయమన్నారు.



పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు



శ్రీకాకుళంలో సంతకాలు సేకరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు


పాట పాడుతున్న విద్యార్థిని

గురజాడ వర్ధంతి సందర్భంగా... చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మహాకవి గురజాడ 107వ వర్ధంతి సందర్భంగా కర్నూలు జిల్లాలోని వివిధ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు చిత్రలేఖనం,వ్యాసరచన, పాటలు, డాన్స్ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా సుందరయ్య స్ఫూర్తి కేంద్రం, సాహితీ స్రవంతి, ఐద్వా, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక లలిత కళా సమితిలో సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే గురజాడ అప్పారావు 107వ వర్ధంతి సభలో విజేతలకు ముఖ్య అతిథులు ఎస్‌వి యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య మేడిపల్లి రవికుమార్, కవి రచయిత ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవిల చేతులమీదుగా ప్రశంసా పత్రాలు మెమొంటోలను అందజేస్తామని తెలిపారు.

వర్ధంతి సభలో పాఠశాలల అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పాటల పోటీలలో "ఊరి మధ్యలో కాడ ఓ వన్నెకాడ"అనే చిన్నారి నత్య గీతం అందర్నీ ఆకట్టుకుంది. చిన్నారులు పాడిన పాటలకు శ్రోతలు తమ చప్పట్లతో ఉత్సాహాన్ని అందించారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ జెఎన్ శేషయ్య, నిర్వాహకులు రంగస్వామి, బసయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్ అలివేలు, నాయకురాలు పిఎస్ సుజాత, ప్రజానాట్యమండలి నాయకులు ఎంపి బసవరాజు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం: వెంకట రాముడు

ప్రజాశక్తి-తుగ్గలి

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని వైసిపి సీనియర్ నాయకులు రాంపల్లి వెంకట రాముడు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. పత్తికొండ ఎఓమ్మెల్యే శ్రీదేవి గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నాః జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన, అభివృద్ధి, సంక్షేమ పథకాల పనితీరు తదితర వాటిని గడపగడపకు వెళ్లి ప్రజల నుండి అడిగి తెలుసుకుంటున్నామన్నారు. మండలంలోని గ్రామాలలో రోడ్లకు, తాగు నీటికి రూ.17 కోట్ల నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయించారన్నారు.

ఘనంగా బ్రూస్‌లీ జన్మదిన వేడుకలను

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

ఆదివారం స్థానిక కిడ్స్ వరల్డ్‌లో ఘనంగా కరాటే మాంత్రికుడు బ్రూస్లీ జన్మదిన వేడుకలను భాగంగా జరుపుకున్నారు. రాయలసీమ ఫిట్నెస్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులకు టైక్వాండో పోటీలను బ్రాహ్మణ అన్యాక్రాంత పరిరక్షణ సమితి చైర్మన్ సముద్రాల హనుమంతరావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ జేశారు. ఆయన మాట్లాడుతూ బ్రూస్‌లీ కరాటే యోధుడు , నటుడు యుద్ధ విద్యలో ప్రావీణ్యం కలవాడు ఫైటింగ్‌లో బ్రూస్‌లీ పంచ్ కనురెప్ప కన్నా వేగంగా కదులుతుందన్నారు. బ్రూస్లీ అతి చిన్న వయసులోనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారను. ఈ సందర్భంగా ఇక్కడ పోటీలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంతటి చలిలో చిన్నారులు ఇక్కడ ప్రతిరోజు ఉదయం 6 నుండి 8 వరకు సాధన చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇక్కడ శిక్షణ ఇస్తున్న శిక్షకుడు సతీష్ కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు న్యాయవాది ఆనందరావు మాస్టర్లు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇన్విజిలేటర్ల సస్పెన్షన్ ఎత్తి వేయాలి

పోలీస్ కేసును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి- కర్నూల్ కార్పొరేషన్

ఏప్రిల్ - 2022లో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అంకిరెడ్డిపల్లి పరీక్షా కేంద్రంలో ఇన్విజిలేటర్లుగా పనిచేసిన 9 మంది ఉపాధ్యాయులపై పోలీస్ కేసు పెట్టి వారిని అవమానించడాన్ని ఫొరొటో ఎపి కర్నూలు జిల్లా కార్యవర్గం తీవ్రంగా ఖండించింది. ఆదివారం స్థానిక నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్‌కర్నూలు జిల్లా కార్యాలయంలో ఫొరొటో ఎపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎపిఎంటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు టి.వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఫొరొటో ఎపి రాష్ట్ర గౌరవ సలహా సలహాదారు ఏం. బాలన్న మాట్లాడుతూ 9 మంది ఇన్విజిరేటర్లతో సహా 8 మంది తెలుగు ఉపాధ్యాయులపై కాపీకి పాల్పడినారనే నెపంతో మొత్తం 17 మంది టీచర్లను అధికారులు సస్పెండ్ చేశారని వీరితోపాటు చీఫ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్, కస్టోడియన్లను కూడా సస్పెండ్ చేశారన్నారు. ఈ ముగ్గురి సస్పెన్షన్ ఎత్తివేశారని, ఆరు నెలలు గడిచి నప్పటికిని మిగతా ఉపాధ్యాయులపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు.


పాటలపోటీలను ప్రారంభిస్తున్న సిపిఐ రమణ, కోచ్ భూపతి

పోటా పోటీగా ఫెన్సింగ్ పోటీలు

ప్రజాశక్తి-కర్నూలుస్పోర్ట్స్

ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల జిల్లాస్థాయి ఫెన్సింగ్ అండర్ 14, 17 బాలబాలికలకు పోటీలు ఆదివారం 27వ తేదీ కర్నూలు జిల్లా క్రీడా ప్రాధికారిత సంస్థ అవుట్డోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కర్నూలు జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచ్ నీలకంఠేశ్వరుడు నిర్వహణలో ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిఎస్ఎ సిఇఒ రమణ ప్రారంభించారు. ఫెన్సింగ్ అంశాల్లో ఫైల్ ఇపి సబర్ క్రీడాంశాల్లో ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక చేశారన్నారు. కర్నూలు జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ కోచ్ తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల డిఎస్ఎ చీఫ్ కోచ్ రాజు, కర్నూలు జిల్లా ఖో ఖో, కబడ్డీ కోచ్ భూపతిరావు, కర్నూల్ జిల్లా కోచ్ మహేశ్వర రావు, నంద్యాల జిల్లా ఫెన్సింగ్ కోచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. సిఇఒ రమణ మాట్లాడుతూ... క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక వికాసానికి దోహదం చేస్తాయన్నారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి క్రీడస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఫెన్సింగ్ లాంటి అధునాతన క్రీడకు ఆదరించి నేర్పిస్తున్న తల్లిదండ్రులకు ఆయన అభినందలు తెలిపారు. భవిష్యత్తులో మరింతమంది క్రీడాకారులు పాల్గొన్నాలన్నారు.

బోధ నేతర పనులను అప్పగించరాదు

ప్రధానోపాధ్యాయుల సంఘం నేత నారాయణరెడ్డి

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు,ప్రధానోపాధ్యాయులకు బోధ నేతరపనులను అప్పగించరాదని ఎపి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జివి నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు వెంటనే షెడ్యూల్ విడుదల చేసి పూర్తి చేయాలన్నారు. ఆదివారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బోధినేతర పనుల ఒత్తిడి అనే అంశంపై రాష్ట్రస్థాయి విద్యా సదస్సు నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జి.ఓంకార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య వక్తగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు జీవీ నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు కేవలం బోధన చేయాల్సి ఉండగా అనేక రకాల పనులు అప్పగించి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పని ఒత్తిడి వల్ల ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటివరకు చెల్లించాల్సిన ఆర్థికపరమైన జిపిఎఫ్ లోన్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్, డిఏ, అరియర్స్ ఒక్క పైసా కూడా విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే వీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలకు ఒక కంప్యూటర్ ఆపరేటర్ నైట్ వాచ్మెన్ నియమించాలన్నారు. త్వరలో జరగబోయే శాసనమండలి ఉపాధ్యాయ స్థానానికి పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ మండలి స్థానం నుండి పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రభుత్వ విద్యారంగా వ్యవస్థ పటిష్ఠానికి అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన జివి. నారాయణ రెడ్డికి ఆ సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రత్నం, ఏసేపు, కన్నడ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జెఎల్ సాధన సమితి నాయకులు పురుషోత్తమాచారి, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, కర్నూలు డిప్యూటీ డిఇఒ హనుమంతరావు ఆయా జిల్లాల నుండి విచ్చేసిన సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్రస్థాయి సదస్సును ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయుల సంఘం నేత నారాయణరెడ్డి

యోగతో రోగనిరోధక శక్తి పెంపొందిస్తుంది

జాతీయస్థాయి సంస్కృతి మేళా ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఎస్‌వి.మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- కర్నూలు స్పోర్ట్స్

రోగాలను నిరోధించే శక్తి యోగా ప్రముఖ పాత్ర వహిస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎస్‌వి. సుబ్బారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 21వ జాతీయస్థాయి సాంస్కృతిక మేళాలో భాగంగా కృష్ణానగర్ రైల్వే గేటు సమీపంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జాతీయస్థాయి యోగా పోటీలను శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఎస్ వి సుబ్బారెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ యోగా అనాదిగా వస్తున్న శారీరక వ్యాయామమని, స్వచ్ఛమైన గాలి, వెలుతురు ఉన్న ప్రకృతిలో యోగాసనాలు చేయడం వల్ల మానసిక, శారీరక దృఢత్వాలు లభిస్తాయన్నారు. ఎస్‌వి. సుబ్బారెడ్డి ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు ఎస్‌వి.విజయ మనోహరి మాట్లాడుతూ ఆధ్యాత్మిక సాధనతో పాటు యోగ ఏకాగ్రతను పెంపొందింప చేస్తుందన్నారు. ఎస్‌వి. సుబ్బారెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా కండరాల దృఢత్వాన్ని పెంచడంతోపాటు, జ్ఞాపక శక్తిని పెంపొందింప చేస్తుంది అన్నారు. కర్నూలు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పి విజయకుమార్ మాట్లాడుతూ యోగాభ్యాసనం శరీరానికి దివ్య ఔషధం అని, ఎస్ వి సుబ్బారెడ్డి ఫౌండేషన్ జాతీయస్థాయి యోగా పోటీలను నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. యోగ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అవినాష్ ,సెపక్ తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జోసెఫ్ లక్ష్మయ్య, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రమేష్, టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సత్రం రామకృష్ణ, జిల్లా యోగా అసోసియేషన్ ప్రతినిధులు వై.హరి ప్రసాద్ నాయుడు, బి.ఈశ్వర్ నాయుడు, జిల్లా రెఫరీస్ బోర్డు మెంబర్లు ముంతాజ్ బేగం, విజయకుమార్ ,ప్రసాద్, లాలన ప్రియా, శివయ్య ,నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు ,లక్ష్మీ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు , ఎస్‌వి సుబ్బారెడ్డి ఫౌండేషన్ కార్యదర్శి రాయపాటి నాగలక్ష్మి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి.మోహన్‌రెడ్డి

తాగినీటి సమస్య పరిష్కారానికి రూ.17.19 కోట్లు..

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలంలో అన్ని గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు రూ.17 కోట్ల 19 లక్షలు నిధులు మంజూరు చేశామని, జొన్నగిరి నుండి పగిడిరాయికి రోడ్డు నిర్మాణానికి రూ.1 కోటి 65 లక్షలు, జొన్నగిరి నుండి ఉప్పర్లపల్లికి రూ.1 కోటి 99 లక్షలు ,బోల్లవాని పల్లె నుండి ఉప్పర్లపల్లికి రోడ్లు వేసేందుకు రూ. 36 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు పిఆర్‌ఎఇ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ హనుమంతు తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ తుగ్గలికి రూ.1 కోటి 2.8 లక్షలు, మామళ్ళకుంటకు రూ19.4 లక్షలు ,గిరి గేట్లకు రూ 23.7 లక్షలు, అమీనాబాద్‌కు రూ.4.6 లక్షలు, పగిడి రాయకు రూ.82.7 లక్షలు ,పి.కొత్తూరుకు రూ.33.3 లక్షలు ,బోల్లవానపల్లెకు రూ.34.2 లక్షలు, కడమ కుంట్లకు రూ 63.3 లక్షలు, హుసేనాపురంకు రూ 3.3 లక్షలు, లంకాయ్ పల్లెకు రూ.15.70 లక్షలు, రోల్లపాడుకు రూ.4లక్షలు,ఎల్లమ్మ గుట్ట తండాకురూ రూ.16.1 లక్షలు, రోల్లపాడు తండాకు రూ .22.7 లక్షలు, బోడి బండ తండాకు రూ. 22.8 లక్షలు, బాట తండాకు రూ 29.1 లక్షలు, సూర్య తండాకు రూ 26.6 లక్షలు, ఉప్పర్ల పల్లకి రూ.42.8 లక్షలు ,ఎర్రగుడికి రూ 45.5 లక్షలు, చిగర్లగుట్ట తండాకు రూ .2.6 లక్షలు, చెరువు తండాకు రూ 23.5 లక్షలు ,మిద్య తండాకురూ 19.5 లక్షలు ,లక్ష్మీ తండాకు రూ.23.5 లక్షలు, గుండాల తండాకు రూ. 1 లక్ష , జాపాల తండాకు తండాకు రూ 19.6 లక్షలు ,రాంపురంకు రూ 3.3 లక్షలు, కొట్టాలకు రూ 8.3 లక్షలు,జొన్నగిరికి రూ 1 కోటి 71. 7లక్షలు, చిన్న జొన్నగిరికి రూ 10.9 లక్షలు, దేశాయ్ తండాకు రూ 21.3 లక్షలు, రాతనకు రూ 76.10 లక్షలు ,రాతన కొత్తూరుకు రూ 16.3 లక్షలు, ఎద్దుల దొడ్డికి రూ 44.5 లక్షలు, కోతికొండకు రూ 10 లక్షలు, పెండేకల్లుకు రూ 59.8 లక్షలు, రాంపల్లికి రూ 53.4 లక్షలు, ఆర్ఎస్ పెండేకల్లు కి రూ 36.50 లక్షలు, రామ్ కొండకి రూ 32.3 లక్షలు , మారెళ్లకు రూ 65.1 లక్షలు, ముక్కెళ్ల కు రూ 68.9 లక్షలు, నునుసరాలకు రూ 22.8 లక్షలు, నల్లగుండ్ల కు రూ 11.3 లక్షలు, బొందిమడుగులకు రూ 58. లక్షలు ,లింగనేని దొడ్డికి రూ 25.20 లక్షలు, చెన్నంపల్లి కు రూ 66.90 లక్షలు, రామలింగయ్య పల్లెకు రూ 27.8 లక్షలు, కెపి గుడిసెలకు రూ 16.6 లక్షలు, శభాష్పురంకు రూ 62.30 లక్షలు ,గుడిసె గుప్రాలకు రూ 10.9 లక్షలు, పై చింతల కొండకు రూ 45.1 లక్షలు, దిగువ చింతల కొండకు రూ 22.6 లక్షలు, నిధులుమంజూరైనట్లు వారు తెలిపారు. గతంలో పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి ఇచ్చిన హామీల మేరకే ఈ నిధులను మంజూరు చేశారన్నారు.

వైసిపిలోనే బిసిలకు సముచిత స్థానం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రాష్ట్రంలో బిసిలకు సముచిత స్థానం కల్పిస్తున్నది వైసిపి మాత్రమేనని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ బివై. రామయ్య అన్నారు. అధ్యక్షుడిగా నియమితులైన బివై. రామయ్యకు ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో బిసి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 139 బిసి కులాలకు సంబంధించి 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, 672 మంది డైరెక్టర్లను నియమించిన ఘనత వైఎస్ జగన్ దే అన్నారు. ప్రభుత్వ కార్పొరేషన్లలో కూడా ముఖ్యమైన పదవుల్లో దాదాపు 122 మంది బిసిలే ఉన్నారన్నారు. జిల్లాలో కూడా గతంలో ఎన్నడూ లేనివిధంగా కీలక పదవులు బిసిలకే ఇచ్చారన్నారు. డిసెంబరు 8న విజయవాడలో జరుగనున్న బిసిల ఆత్మీయ కలయిక సమ్మేళనానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కల్పన గౌరీ, బి.తాండ్రపాడు ఎంపిటిసి హనుమంత్, మాజీ ఎంపిటిసి వి.వెంకటేశ్వర్లు, బిసి నాయకులు రంగస్వామి, రాజేష్, శ్రీనువాసులు, సురేష్, నారయణ, మునెప్ప, మల్లికార్జున, ఎర్రమళ్ళ, తలారి మహేష్, బాలన్న, శీను, చిన్న పుల్లయ్యల బాల మద్దిలేటి, నాయుడు, మహేష్, అడవి రాముడు, మహేష్, ఆనంద్, బాలు, రమేష్ తదితరులు మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.


బివై,రామయ్యను సన్మానిస్తున అభిమానులు

కుష్టు వ్యాధి గ్రస్తులను సర్వే చేయాలి

ప్రజాశక్తి- మద్దికెర

కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించాలని మద్దికెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగేష్ ప్రత్యేక సమావేశంలో అన్నారు. కుష్టు వ్యాధి గుర్తింపు సర్వేలో భాగంగా డిప్యూటీ పార మెడికల్ ఆఫీసర్ మరియా దాస్, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా ఆదివారం మండల పరిధిలో అగ్రహారం, హంప వివిధ గ్రామాల సచివాలయ పరిధిలో జరుగుతున్న కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు, హెల్త్ ప్రొవైడర్ అరుణ కుమారి, ఆరోగ్య కార్యకర్తలు నాగమణి, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

సెమీ ఫైనల్‌కు ఆంధ్రప్రదేశ్ జట్టు

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలు 25వ తారీకు నుండి కర్నూలు జిల్లా మాంటిసోరి ఎ. క్యాంప్ వేదికగా జరుగుతున్నాయి. 22 రాష్ట్రాల బాల, బాలికల జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్ ఆంధ్రప్రదేశ్ బాల, బాలికల జట్లు అత్యద్భుతంగా రాణించి ఫైనల్లోకి ప్రవేశించింది. 29న గ్రాండ్ ఫైనల్ పోటీలు జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్ బాల,బాలికల జట్లు ఫైనల్‌కు ప్రవేశించేందుకు పోటీ పడుతున్నాయి. మాంటిసోరి స్కూల్స్ అధినేత రాజశేఖర్ , వెంకటేశులు సిఇఒ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ , జాకీర్ హుస్సేన్ టోర్నమెంట్ ఆర్గనైజర్, చంద్రశేఖర్ , సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ కర్నూల్ అధ్యక్ష కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మెడికల్ సీటు సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

రవీంద్ర విద్యార్థులకు మెడికల్ సీట్లు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రవీంద్ర విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు రాష్ట్రంలోని అనేక మెడికల్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం సీట్లు సాధించారు. ఈ మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులు కోటి విష్ణు తేజ రిమ్స్ కడప, కె.వాణి విశ్వభారతి మెడికల్ కళాశాల కర్నూలు, ఎ. మోక్షిత శాంతిరాం మెడికల్ కళాశాల నంద్యాల, జి.దినేష్ కుమార్ శాంతిరాం మెడికల్ కళాశాల నంద్యాల, పి.కుర్షిద రిమ్స్ కడప, డి. కిరణ్ సాయి బాలాజీ మెడికల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తిరుపతి, ఎం.పల్లవి రిమ్స్ కడప, రిమ్స్ (రాజీవ్ గాంధీ ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్) మెడికల్ సీట్లు సాధించారు. ఈ సందర్భంగా అబ్బాస్ నగర్ లోని పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.పుల్లయ్య మాట్లాడుతూ నేడు వైద్యరంగంలో సీటు సాధించడం చాలా కృషితో కూడుకున్న విషయమని గుర్తు చేశారు. వైద్య రంగంలో నేడు అనేక మార్పులు వస్తున్నాయన్నారు. ఈ మార్పులకు అనుగుణంగా చదువులలో గొప్ప మేధస్సు సాధించాలన్నారు. అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్ మాట్లాడుతూ డాక్టర్ కోర్స్ చదువుతూ గొప్ప వైద్యులుగా జీవితంలో స్థిరపడేందుకు తప్పకుండా మెడిసిన్‌లో గోల్డ్ మెడలిస్టులుగా బయటకు వచ్చి సమాజ సేవ చేయాలని ఆశాభావం వ్యక్తం జేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ జి.వంశీధర్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ భిక్ష కాదు.. హక్కు..

- ఏపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.రమేష్ కుమార్
- బేతంచెర్లలో వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా 2వ మహాసభ



మహాసభనుద్దేశించి మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.రమేష్‌కుమార్

ప్రజాశక్తి - బేతంచెర్ల

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వమో, రాష్ట్ర ప్రభుత్వమో పెట్టిన భిక్ష కాదని, కార్మికులు ఎన్నో రోజులుగా పోరాటాలు చేసి సాధించుకున్న హక్కు చట్టం అని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.రమేష్ కుమార్ పేర్కొన్నారు. బేతంచెర్ల మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 2వ మహాసభ ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయింది. మహాసభ సందర్భంగా స్థానిక కొత్త బస్టాండ్ నుండి పట్టణ పురవీధుల గుండా ఉపాధి కూలీలు, సిఐటియు అనుబంధ సంఘాల కార్మికులు ఎర్రజెండాలను చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వ్యకాసం మండల ప్రధాన కార్యదర్శి ఎన్.హైమావతి, అర్జున్ అధ్యక్షత వహించారు. ర్యాలీ అనంతరం పాత బస్టాండ్ సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా మహాసభ బహిరంగ సభ జిల్లా అధ్యక్షుడు ఆర్.ఈశ్వరయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఏపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి రమేష్ కుమార్ హాజరై మాట్లాడారు. కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా, దొడ్డి దారిన పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానిమోడీ విధానాలు అంబానీ, అదానీ వంటి పెట్టుబడిదారుల ఆస్తులను పెంచడానికి తప్ప దేశ అభివృద్ధి కోసం కాదన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు, కార్మికుల పట్ల నిరంకుశ పరిపాలన కొనసాగించడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలోని వైసిపి జగన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను తూచా తప్పకుండా పాటించడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధి నిధులను జగనన్న ప్రభుత్వం తమ సొంత పనులకు వాడుకుని, జగనన్న ఇళ్లను మొండి గోడలుగా ఉంచారని విమర్శించారు. కేరళ ప్రభుత్వంలాగా ఉపాధి కూలీలకు కనీస వేతనం రోజుకు రూ.750తో పాటు పని భద్రత కల్పించి, 200 రోజులు పనికల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగేశ్వర రావు, కర్నూలు జిల్లా కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ, నగర పంచాయతీలలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసే విధంగా జగనన్న ప్రభుత్వం జీవో అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే నగర పంచాయతీ మున్సిపాలిటీలో ఉన్న కార్మికులకు పని అయినా కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఢిల్లీ సరిహద్దుల్లో మహారాష్ట్ర, పంజాబ్ రైతులు చేపట్టిన ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన మూడు నల్ల చట్టాలను తలవంచి ఉపసంహరించుకుందో ఆ విధంగానే ఉపాధి కూలీలు కూడా సిఐటియు, అనుబంధ సంఘాలను కలుపుకొని రైతాంగ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవడానికి ఎన్ని రోజులైనా ఉద్యమాలు చేసి అవసరమైతే నిరాహార దీక్షలు చేసి సాధించుకుంటామని వారు హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షేక్ రాజీ, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు వైలి వెంకటేశ్వర్లు, వై.ఎల్లయ్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం కార్మికులు చేస్తున్న పోరాటాలకు సిఐటియూగా తమవంతు సహకారం అందించి పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం సుధాకర్, డివిజన్ నాయకులు జె సుబ్బయ్య, కోయిలకొండ నాగరాజు, వెంకటేశ్వర్లు, ఉపాధి కూలీలు లక్ష్మీదేవి, సంపూర్ణ, మద్దిలేటమ్మ, లక్ష్మీదేవి, అంగన్వాడీ వర్కర్లు ఎన్.కె.నాగలక్ష్మి, గుల్జారీబీ, నర్సింహులు, రాజబాబు, వెంకట రమణ, రహంతుల్లా, రాముడు, ఇద్రుస్ బాష, వెంకటసుబ్బయ్య, రామసుబ్బయ్య, బాలయ్య, ఎస్.కె.భాష, మహేశ్వరి, నాగలక్ష్మి, అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు, కార్మికులు పాల్గొన్నారు.



ప్రదర్శన అగ్రభాగంలో నేతలు టి.రమేష్‌కుమార్, ఎ.నాగేశ్వరరావు, ఆర్.ఈశ్వరయ్య తదితరులు



కబ్జాలతో కుంచించుకుపోయిన డ్రెయిన్

గొల్లలేరు డ్రెయిన్ కబ్జా

- 70 మీటర్లకు గాను కేవలం ఒక మీటరే.. - రూ. 16 కోట్ల ప్రజాధనం డ్రెయిన్ పాలు
- చూసీ చూడనట్లుగా అధికారులు - యథేచ్ఛగా పంటల సాగు

ప్రజాశక్తి - అవుకు



తాడిపత్రి దారిలో డ్రెయిన్‌ను కబ్జా చేసి వేసిన వరి పంట

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాయలసీమ ప్రజల సాగు, తాగునీటి అవసరాల కోసం 400 కోట్ల రూపాయలతో గొల్లలేరు, పాలేరు, తిమ్మరాజు చెరువులను అనుసంధానం చేస్తూ అవుకు జలాశయంగా ఏర్పాటు చేశారు. అవుకు జలాశయం నాలుగు టిఎంసిల సామర్థ్యంతో నిర్మాణం చేపట్టారు. జలాశయం సామర్థ్యం పూర్తిగా నిండితే రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన 6 స్పిల్ వే గేట్ల ద్వారా నీటిని బయటకు తరలించేందుకు సుమారు రూ. 14.75 కోట్లతో 70 మీటర్ల వెడల్పుతో గొల్లలేరు డ్రెయిన్‌ను 2010లో ఏర్పాటు చేశారు. అవుకు నుండి శివవరం గ్రామం వరకు 15.6 కిలోమీటర్ల మేర డ్రెయిన్‌ను నిర్మించారు. ఈ డ్రెయిన్‌లో సుమారు 20 వేల క్యూసెక్కుల నీరు బయటకు వెళ్లే విధంగా రూపొందించారు. కాలక్రమేణా జలాశయం నుండి కడప, చిత్తూరు జిల్లాలకు నీటిని తరలించే విధంగా గాలేరు నగరి వరద కాలువను చెర్లోపల్లి గ్రామం వద్ద అదనంగా నిర్మించారు. ఈ జిఎన్ఎస్ఎస్ కాలువకు హెడ్ రెగ్యులేటర్ గేట్లను అమర్చి రిజర్వాయర్‌లోని నీటిని రెండు టిఎంసిలు నిండిన తరువాత హెడ్ రెగ్యులేటర్ గేట్ల ద్వారా జిఎన్ఎస్ఎస్ కాల్వకు విడుదల చేస్తారు. దీని వలన రిజర్వాయర్‌కు ఉన్న స్పిల్ వే గేట్లను నేటి వరకు తెరవకపోవడంతో భూ బకాసురులు ఇదే అదునుగా భావించి గొల్లలేరు డ్రెయిన్‌కు ఉన్న ఇరువైపుల మట్టి కట్టలను పూర్తిస్థాయిలో తొలగించి ఆక్రమించడం ప్రారంభించారు. సుమారు 6 సంవత్సరాల నుండి డ్రెయిన్‌ను స్వార్థపరులు ఆక్రమించి పంటలను సాగు చేయడం ప్రారంభించారు. ఇది గమనించిన ఎస్ఆర్బిసి అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో భూబకాసురుల పట్ల చర్యలు తీసుకోవాలని గతంలో ఫిర్యాదు చేశారు. రూ. 14.75 కోట్ల ప్రజాధనంతో నిర్మించిన డ్రెయిన్‌ను ధ్వంసం చేసి యదేచ్ఛగా పంటలను సాగు చేసి జేబులు నింపుకుంటున్న భూ బకాసురులపై సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. రిజర్వాయర్‌కు ఏదైనా ప్రమాదం సంభవిస్తే, స్పిల్ వే గేట్లను తెరవాల్సి వస్తే డ్రెయిన్ లేకపోవడంతో అవుకు పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాలు కూడా ముంపునకు గురయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు కళ్లు తెరిచి గొల్లలేరు డ్రెయిన్ ధ్వంసం చేసి పంటలను పండించుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, డ్రెయిన్ 70 మీటర్లు ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

గొల్లలేరు డ్రెయిన్ ఆక్రమణ వాస్తవమే

గొల్లలేరు డ్రెయిన్ ఆక్రమణకు గురై పంటలు సాగు చేసుకుంటున్న విషయం వాస్తవమే. ఈ విషయంపై పలుమార్లు గతంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు కూడా చేశాం. త్వరలోనే శిథిలమైన డ్రెయిన్‌ను తిరిగి యధాస్థితికి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాం. అనుమతులు రాగానే డ్రెయిన్‌ను పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం.

- ఎస్ఆర్బిసి బనగానపల్లి ఈఈ సురేష్.

పేదల పక్షపాతి ప్రజాశక్తి

- సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్

ప్రజాశక్తి - కర్నూలు జిల్లా పరిషత్

పేదలు, శ్రమజీవులు, కళాకారుల పక్షాన నిలబడేది ప్రజాశక్తి మాత్రమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ పేర్కొన్నారు. ఆదివారం జరిగిన ప్రజాశక్తి కర్నూలు ఎడిషన్ వార్షికోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిబ్బంది ఐక్యంగా పని చేసి ముందుకు నడిపిస్తున్నారని, అది కుటుంబ సభ్యుల సహకారం వల్లే సాధ్యం అవుతోందని తెలిపారు. అందరూ కొంత సమయాన్ని సమాజ బాగు కోసం ఆలోచించాలన్నారు. సమాజంలోని రుగ్మతలకు వ్యతిరేకంగా నిలవాలంటే చాలా మనోధైర్యం అవసరమన్నారు. ప్రజాశక్తి మేనేజర్ ప్రజాశక్తి టి.నరసింహా మాట్లాడుతూ ప్రజాశక్తికి ఉద్యోగులే యాజమాన్యం అని, కుటుంబ సభ్యులే ప్రజాశక్తికి అండ అని, మరింత తోడ్పాటును అందించాలని కోరారు. సభకు డెస్క్ ఇంఛార్జి పానుగంటి చంద్రయ్య అధ్యక్షత వహించారు. అనంతరం వివిధ ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు, ఎడిషన్ కమిటీ సభ్యులు ఎం.మంగయ్య, ఎంయు.వినయ్ కుమార్, ఇ.ఎల్లా గౌడ్, అకౌంటెంట్ జయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డి.గౌస్‌దేశాయ్



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డి.గౌస్‌దేశాయ్

మల్లన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి దుప్పల వెంకటరమణ ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైకోర్టు న్యాయమూర్తి ఆలయం రాజగోపురం వద్దకు చేరుకోగానే ఆలయ ఏఈఓలు, పర్యవేక్షకులు, వేద పండితులు, అర్చకులు సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం ఆయన ముందుగా స్వామివారిని దర్శించుకుని రుద్రాభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని మండపంలో వీరికి వేద పండితులు ఆశీర్వచనం పలికారు. శేష వస్త్రాలను, ప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు.



నేడు స్పందన కార్యక్రమం

నంద్యాల కలెక్టరేట్ : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు నేడు సోమవారం వైఎస్సార్ సెంటినరీ హాలులో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పదేళ్లకోసారి ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

ఉయ్యాలవాడ : ఆధార్ అప్డేట్ ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ సియస్సి యుసియల్ ఆధార్ మేనేజర్ రాజీవ్ రతన్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2010 నుండి 2016 మధ్యకాలంలో ఆధార్ కార్డు పొందినవారు నాడు ఐడి, అడ్రెస్ ప్రూఫ్ సమర్పించలేదన్నారు. కావున యుఐడిఏఐ నిబంధనల ప్రకారం ప్రతి పౌరుడు ఐడెంటి, అడ్రెస్స్ ప్రూఫ్ ఆధార్ కేంద్రంలో సమర్పించి అప్డేట్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఉయ్యాలవాడ మండలం చుట్టుపక్కల ప్రజలు హరివరం గ్రామంలో ఉన్న సియస్సి ఆధార్ సెంటర్ నిర్వాహకుడు కానాల మాబు షరీఫ్‌ను సంప్రదించి ఆధార్ అప్డేట్ చేసుకోవాలని సూచించారు.

30న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నంద్యాల : ఈ నెల 30న గురజాడ అప్పారావు వర్ధంతిని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. నంద్యాల శాఖా గ్రంథాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాహితీ స్రవంతి, జెవివి, ఐద్వా సంస్థ ప్రతినిధులు పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి వెలుగుజాడగా నిలిచిన గురజాడ అప్పారావు వర్ధంతి సభను ఈ నెల 30న సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. వ్యాసరచన పోటీల కన్వీనర్ నీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ “గురజాడ రచనలు-దేశభక్తి- సంఘసంస్కరణ” అంశంపై హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తమ విద్యార్థులకు వారే పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థుల వ్యాసరచన పత్రాలను రామకృష్ణ డిగ్రీ కళాశాల సమీపంలోని గ్రీన్ సొసైటీ కార్యాలయంలో మంగళవారంలోపు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షులు డా.నాగరాజు, పట్టణ కార్యదర్శి గోపాల్, సాహితీ స్రవంతి నాయకులు అన్నెం శ్రీనివాసరెడ్డి, శేషఫణి, నీలకంఠమాచారి, రఫీ, ప్రసాద్ మాబుబాష తదితరులు పాల్గొన్నారు.

2న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండల సర్వసభ్య సమావేశం డిసెంబర్ 2న నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో సుబ్బరాజు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల అధ్యక్షురాలు నాగ వేణి అధ్యక్షతన జరిగే సమావేశానికి బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, ఉప అధ్యక్షులు, కో ఆప్షన్ సభ్యులు, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - నంద్యాల

బలిజ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో మోపురి బాలమద్దిలేటి జ్ఞాపకార్థం, సెవెన్ హిల్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఆదివారం బాల అకాడమీ విద్యాసంస్థలో ఆదివారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష ఆదరణ లభించింది. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వారికి సంబంధించిన ఆరోగ్య సమస్యలను డాక్టర్లతో చర్చించి మందులు ఉచితంగా పొందారు. క్యాంపు చైర్మన్ ఎంజివి రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన సెవెన్ హిల్స్ హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. బలిజ కాపు సేవాసమితి వ్యవస్థాపకులు, సలహాదారుడు కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి, అధ్యక్షులు కొప్పుల సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి, కరుణామయ విద్యాసంస్థల డైరెక్టర్ దండే వెంకట్ నరేష్‌లు మాట్లాడుతూ బలిజ, కాపు సేవా సమితికి సహాయ సహకారాలు అందివ్వడానికి దాతలు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సమితి ట్రెజరర్ గాజుల రమణ, ఆది నారాయణ, ప్రసాద్ భవాని, రాజశేఖర్, శ్రీనివాసులు డాక్టర్ తేజ, డాక్టర్ బోరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.



వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

అనాధాశ్రమానికి 5 టన్నుల సోనా బియ్యం విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె

తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ గ్రామంలో నెలకొల్పిన అమ్మనాన్న అనాధల పుణ్యక్షేత్రానికి పట్టణ మాజీ సర్పంచి, ఉమ్మడి జిల్లా మాజీ టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ బిసి రాజారెడ్డి 5 టన్నుల రూ.2.50 లక్షల విలువగల సోనా బియ్యాన్ని తల్లిదండ్రులైన బి.సి. గుర్రెడ్డి, లక్ష్మమ్మల జ్ఞాపకార్థం విరాళంగా ఆదివారం పట్టణంలోని బిసి గుర్రెడ్డి కాలనీ నుండి లారీలో పంపించారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ అనాధాశ్రమం గురించి దినపత్రికలలో చూసి స్పందించి సందర్శించామని తెలిపారు. అనాధ ఆశ్రమం నిర్వాహకులు గట్టు శంకర్ దాదాపు 550 మందికి చేస్తున్న సపరిచర్యలను చూసి రూ. 2.50 లక్షల విలువైన బియ్యాన్ని విరాళంగా పంపించామన్నారు. నిస్వార్థ సేవ చేస్తూ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న గట్టు శంకర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, వాణిజ్య విభాగం నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, యువ నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం పక్కిరారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, ఎస్టీ సెల్ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణా నాయక్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు అల్తాఫ్ హుస్సేన్, టిప్‌టాప్ కలాం, బొబ్బల మద్దిలేటి రెడ్డి, బొబ్బల మహేశ్వరరెడ్డి, మీరాపురం నాగిరెడ్డి, కార్యకర్తలు, బిసి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



లారీలో బియ్యాన్ని అనాధ ఆశ్రమానికి తరలిస్తున్న మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి

పేదలందరికీ మెరుగైన వైద్యం అందిస్తాం

- డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి

ప్రజాశక్తి - సంజామల

పేద ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని మంగంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలకు వైఎస్సార్ అచీవ్మెంట్ అవార్డు ద్వారా పొందిన రూ. 5 లక్షలను పేద రోగుల సంక్షేమానికి విరాళంగా ఆయన అందజేశారు. అనంతరం మంగంపల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్యాన్ని అందించడమే తన లక్ష్యమన్నారు. నంద్యాల పట్టణానికి చెందిన అనుభవజ్ఞులైన డాక్టర్లతో వైద్య శిబిరంలో రోగులను ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. వైద్య శిబిరానికి హాజరైన ప్రజలందరికీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత భోజనం ఏర్పాటు చేశామని, 1000 మంది రోగులు పాల్గొని, ఉచితంగా మందులు పొందినట్లు చెప్పారు. శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేకావలిరెడ్డి మాట్లాడుతూ మా అబ్బ జ్ఞాపకార్థం పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో 26వ వైద్య శిబిరాన్ని గ్రామంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. కోవెలకుంట్ల, సంజామల మండల పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు. **చాగలమర్రి :** చాగలమర్రి పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు రామకృష్ణ మెడికల్ స్టోర్ సహకారంతో నాగి హర్ష కాంప్లెక్స్ నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 100 మంది రోగులకు జనరల్ ఫిజీషియన్, షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ రాజకుమార్ ప్రసూతి, స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ అనూషా లు వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. రామకృష్ణ మెడికల్ స్టోర్ అధినేత తుమ్మండు నాగేంద్ర కుమార్ గుప్తా, ఆర్ఎంపి వైద్యులు, సుబ్బ నరసయ్య, మాలిక్ అహ్మద్, కెవి నరసింహం, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య సేవలపై అడిగి తెలుసుకున్న దస్తగిరి రెడ్డి

భారతీయ సంస్కృతి చాలా గొప్పది

- స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి

మహానంది : పాశ్చాత్య సంస్కృతి కన్నా భారతీయ సనాతన సంస్కృతి చాలా గొప్పదని విశాఖ శారదా పీఠం స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి పేర్కొన్నారు. ఆదివారం మహానందీశ్వర స్వామి అమ్మవార్లను ఆయన దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు, వేద పండితులు, పాలకమండలి సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరము స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి స్వామి వారు మాట్లాడుతూ స్వధర్మ వారి ప్రచార యాత్రలో భాగంగా మహానందీశ్వర స్వామి వారిని దర్శనం చేసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, పాలక మండలి సభ్యులు, ఏఈఓ. మధు, వైసిపి నాయకుడు ఒంటెద్దు వీరారెడ్డి, భూమా సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూరు :** మండలంలోని కాకనూరు గ్రామంలో వెలసిన శ్రీ సరస్వతీ దేవి ఆలయానికి విశాఖ శారదా పీఠం ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర చేరుకున్నారు. సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పీఠాధికారి శివ యోగేంద్ర సరస్వతి ఆయనకు పూలమాలలు వేసి సత్కరించారు.

కస్తూరిబా విద్యార్థినికి ప్రథమ బహుమతి

రుద్రవరం : జిల్లా స్థాయి కౌశల్ సైన్స్ కాంపిటేషన్ పోస్టర్ విభాగంలో రుద్రవరం కస్తూరిబా గురుకుల పాఠశాల విద్యార్థిని రక్షిత మొదటి బహుమతి అందుకున్నట్లు ప్రిన్సిపల్ లక్ష్మీదేవి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ విద్యార్థిని రక్షితకు మొదటి బహుమతి రూ.3 వేలు డిఇఓ అనురాధ అందజేశారన్నారు. విద్యార్థినిని అభినందించారు.

కళ్యాణ రామస్వామి ఆలయానికి భూమి పూజ

బండి ఆత్మకూర్ : మండలంలోని కాకునూరు గ్రామంలో ఎస్టి కాలనీలో రూ.60 లక్షల నిధులతో కళ్యాణ రామస్వామి ఆలయం నిర్మాణానికి శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త దేరెడ్డి పరమేశ్వర్ రెడ్డిలు ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌టి కాలనీలో కళ్యాణ రామస్వామి దేవాలయం నిర్మించడం సంతోషమన్నారు. గ్రామానికి చెందిన నాగేశ్వరరావు ధర్మకర్తగా ఆలయ నిర్మాణం కోసం టిటిడి దేవస్థానం వారి సహకారంతో సమరత సేవా ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో ఈ ఆలయ నిర్మాణం చేపట్టారు. వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రెడ్డి చిన్న సంజీవరెడ్డి, సర్పంచ్ నర్ల మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిపి డి వెంకట్రాం రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, మాజీ సర్పంచ్ జక్కం శివారెడ్డి, సీనియర్ నాయకులు పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న సర్పంచి నాయని సావిత్రమ్మ

భారత్ వైఫై ఇంటర్నెట్ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలంలోని జూటూరు గ్రామంలో భారత్ వైఫై ఇంటర్నెట్ సేవ కార్యక్రమాలను ఆ గ్రామ సర్పంచి నాయని సావిత్రమ్మ ఆదివారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి వైఫై ఇంటర్నెట్ సేవలు అందించే పథకంలో భాగంగా నంద్యాల జిల్లాలో మొదటిసారిగా జూటూరు గ్రామంలో సర్పంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో అతి తక్కువ ధరకే ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఎలాంటి కేబుల్స్ లేకుండా పొందవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వైఫై నెట్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలు మరింత సులభంగా నెట్ సేవలను పొందవచ్చన్నారు. ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మద్దిలేటి, ఉసేంద్ర, ధర్మయ్య, మధుసూదన్ రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా దొర్నిపాటి యాస్మిన్

- నేడు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - శిరివెళ్ల

శిరివెళ్లకి చెందిన వైసిపి సీనియర్ నాయకులు దొర్నిపాటి రఫీ సతీమణి డి. యాస్మిన్ సోమవారం ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా శిరివెళ్ల మండలంతో పాటు ఆళ్లగడ్డ తాలూకాలోని గంగుల అభిమానులు, వైసిపి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని విజయవంతం చేయాలని సీనియర్ నాయకులు బసాపురం అబ్దుల్ సలాం, మాజీ జెడ్పీటీసీ నాయక్ నజీర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్, ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం, వైస్ ప్రెసిడెంట్ ఇంతియాజ్, యూత్ లీడర్ దొర్నిపాటి ఇజాజ్ తదితరులు కోరారు.

మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

మండలంలోని మహదేవపురం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు పిక్కిలి నరహరి ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్గా నేడు సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మండలంతో పాటు ఆళ్లగడ్డ తాలూకాలోని గంగుల అభిమానులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పలువురు నాయకులు కోరారు.

ఘనంగా ఎన్సిసి దినోత్సవం

ప్రజాశక్తి - డోన్

పట్టణంలోని సాయి శ్రీ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సప్త శైల సుమిత్ర మాట్లాడుతూ ఎన్సిసిలో విద్యార్థులు క్రమశిక్షణతో యూనిటీగా ఉండాలన్నారు. నేషనల్స్ సెలెక్ట్, బిసి సర్టిఫికెట్ సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం ఎన్సిసి ట్రైనింగ్ ఇచ్చిన లెఫ్టినెంట్ కల్నల్ జయ శారద, ఏఎన్ఓ సోమశేఖర్ను, ట్రైనింగ్ ఆఫీసర్ నాగప్ప, ప్రిన్సిపాల్ మహేంద్ర గౌడ్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఆర్టీసీ ఆర్ఏ.శాంతి, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు శారదాదేవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి చెప్పిందే నిజమైంది...

- విఆర్ఒలపై తహశీల్దార్ వేధింపులు - కలెక్టర్ ఉత్తర్వులు అమలు చేయకుండా ఇష్టారాజ్యం
- వేధింపులు తాళలేక సామూహిక సెలవుల్లోకి విఆర్ఒలు

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు మండలంలో పని చేసే విఆర్ఒలపై తహశీల్దార్ వేధింపులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఆయన పని తీరుపై ప్రజాశక్తి దినపత్రికలో గత నెల అక్టోబర్ 31న 'నేనే రాజు-నేనే మంత్రి' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం విదితమే. అయితే తహసీల్దార్ పని తీరుపై పత్రికలో వచ్చిన కథనం నేడు నిజమైంది. కలెక్టర్ ఆదేశాలు తుంగలో తొక్కి సొంత నిర్ణయాలతో విఆర్ఒలను వేధింపులకు గురి చేస్తుండడంతో, వేధింపులు తాళలేక విఆర్ఒలందరూ సామూహిక సెలవులో వెళ్లినట్లు తెలిసింది.

నందికొట్కూరు మండలంలోని ఆయా గ్రామాల విఆర్ఒలు తహశీల్దార్ రాజశేఖర్ బాబు కక్ష సాధింపు చర్యలకు తట్టుకోలేక మూకుమ్మడిగా సామూహిక సెలవు ప్రకటించారు. శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్కు విఆర్ఒలు వినతిపత్రం అందజేశారు. బదిలీల విషయంలో గత కొన్ని నెలల నుంచి విఆర్ఒలకు తహశీల్దార్కు పొసగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినా తహశీల్దార్ పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని విఆర్ఒలు ఆరోపిస్తున్నారు. బదిలీ స్థానాలలో పోస్టింగ్ ఇవ్వకుండా విఆర్ఒలను వేధిస్తూ, కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో మ్యుటేషన్ ప్రక్రియ ఏర్పాటు చేయకుండా, సమయ పాలన లేకుండా, మండలస్థ సమాచారం లేకుండా తహశీల్దార్ ఎక్కడికి వెళ్ళినా రికార్డులన్నీ మోసుకెళ్లి పని పూర్తి చేయాల్సిందేనని విఆర్ఒలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక రాజకీయ నాయకులతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్న తహశీల్దార్ వారి ముందు సమస్యలను పెండింగ్లో పెట్టి తమపై రుద్దడం వలన విధులు నిర్వహించడంలో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. పెండింగ్ సమస్యలను చర్చించకుండా మంటే తహశీల్దార్ అడుగులకులో లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నామన్నారు. విఆర్ఒ మోహిబాషు గత మూడు నెలలుగా జీతాలు పెట్టకుండా ఉండడంతో ప్రశ్నించినందుకు స్టాఫ్ వే అని రెండు నెలల కిందటే రాశామని, జీతం ఇవ్వడం కుదరదని, తన వైఖరి ఇలాగే



తహశీల్దార్ కార్యాలయం

ఉంటుందని తహశీల్దార్ సొంత నిర్ణయాలతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వినతిపత్రంలో తెలియజేశారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని తహశీల్దార్ దృష్టికి తీసుకొచ్చినా విఆర్ఒలపైనే భారం వేసి భూ కబ్జాకు పాల్పడిన వారిపై కేసులు పెట్టండని మానసికంగా ఒత్తిడి తెస్తున్నారని చెబుతున్నారు. తహశీల్దార్ కక్ష సాధింపు చర్యలకు తాళలేక సామూహిక సెలవులో వెళ్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్కు కూడా విఆర్ఒలు పేర్కొని చేశారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

ప్రజాశక్తి - బనగానపల్లె

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఆలిండియా బంజారా సేవా సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకట రమణ నాయక్ పేర్కొన్నారు. వాల్మీకి, బెంతు, బెరియ కులాలని ఎస్టీ జాబితాలో చేర్చాలనే ప్రతిపాదనతో విడుదల చేసిన జీవో నెంబర్ 52, ఏకసభ్య కమిషన్ను రద్దు చేయాలని కోరుతూ గిరిజన సంఘాల జెఎసి ఆధ్వర్యంలో సిఎం ఇంటి ముట్టడి పిలుపు నేపథ్యంలో ఆదివారం వెళ్లేందుకు సమయతమవుతున్న ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకట రమణ నాయక్తో పాటు మరికొందరికి గిరిజన సంఘం నాయకులను అవుకులో పోలీసులు అరెస్ట్ చేసి గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా వెంకట రమణ నాయక్ మాట్లాడుతూ అన్ని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మరోమారు భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ నాయక్, బనగానపల్లె నియోజకవర్గ నాయకులు ఈశ్వర్ నాయక్, శ్రీరామ్ నాయక్, రాముడు నాయక్, డోన్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు హనుమంతు నాయక్, మాజీ ఎంపిటిసి వెంకటేష్ నాయక్, దేవేంద్ర నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సిఎం ఇంటి ముట్టడికి వెళ్లకుండా గిరిజన సంఘం నాయకులను గృహ నిర్బంధం చేసిన పోలీసులు



అన్నం వడ్డిస్తున్న నాయబ్ రసూల్

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అన్ని దానాలలో కన్నా అన్నదానం ఎంతో గొప్పదని మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ అన్నారు. ఆళ్లగడ్డ పట్టణ శివార్లలో ఉన్న కాసింతల వద్ద ఉన్న ఉత్తర శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో జానకి రామయ్య, ఆవుల పుల్లయ్య, కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ నాయబ్ రసూల్ చేతుల మీదుగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయబ్ రసూల్ మాట్లాడుతూ దేశంలో హిందూ ముస్లింలు ఒకరి ఆచార వ్యవహారాలను ఒకరు గౌరవించుకుంటూ, ఎవరి సాంప్రదాయాలను వారు ఆచరిస్తూ దేశ గొప్పతనాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పాలని కోరారు. కుల,మతాల పేర్లతో చిచ్చు పెట్టె వారితో జాగ్రత్త వహించాలని అన్నారు. హిందూ సోదరులు రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్ష ఉన్న ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చినా, ముస్లిం సోదరులు వివిధ మాలదారులకు భిక్ష ఏర్పాటు చేసినా ఇందులో పరమత సహనం విరాజిల్లుతోందన్నారు. దాదాపు 70 మంది వివిధ మాలాధారులకు సేవ చేసుకునే భాగ్యం తమకు దక్కిందన్నారు. కార్యక్రమంలో సలావుద్దీన్, ఖలీల్, సుభాన్, అమీర్, జీలాన్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలకు సిద్ధంకండి : సిఐటియు

ప్రజాశక్తి - ఆత్మకూరు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్లు పేర్కొన్నారు. సిఐటియు పట్టణ రెండవ మహాసభ ఆదివారం జరిగింది. పట్టణంలోని సుదర్శన వర్మ భవనం నుంచి గౌడ్ సెంటర్, కొత్త బస్టాండ్ మీదుగా తెరిసా కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐటియు జెండాను పట్టణ అధ్యక్షులు రజాక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, పెరిగిన ధరలను అదుపు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని కోరుతూ కార్మికులు, ఉద్యోగులు, ప్రజలంతా పోరాటాలు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచాలన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇచ్చి, పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రణధీర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రజాక్, రామ్ నాయక్, నాయకులు మంజుల, భారతి, రఫీ, రైట్ భాష, మల్లయ్య, రమాదేవి, భాస్కర్, ఇస్మాయిల్, సురేంద్ర, బేగంబి, ప్రభావతి, వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ నాయకులు దినేష్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం

గ్రామ అభివృద్ధే ధ్యేయం : సర్పంచి

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

పారుమంచాల గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని సర్పంచి మాధవరం ప్రకాశం అన్నారు. ఆదివారం పారుమంచాల గ్రామంలోని కొత్త సిద్దేశ్వరం రోడ్డు ఇరువైపులా డ్రెయినేజీ నిర్మించేందుకు రెండు రోజుల నుంచి జరుగుతున్న పనులను సర్పంచి మాధవరం ప్రకాశం, గ్రామ కార్యదర్శి పార్థసారథి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శిఖామణి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం. కర్ణ, రంగస్వామి, రసూలు, ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దయ్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కొన్ని సమస్యలు వివరించారు. దాదాపు 25 సంవత్సరాల క్రితం డ్రెయినేజీ తీశారని, నాటి నుంచి ఈ రోజు వరకు గ్రామ నాయకులు, సర్పంచులు ఈ సమస్యను పట్టించుకోలేదన్నారు. కేవలం ఓట్లు వేయించుకుంటున్నారు తప్ప కాలనీకి డ్రైనేజీ, నీటి సమస్యను పరిష్కరించాలనే ఆలోచన చేయలేదన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఎక్కడైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకొస్తే అధికారుల సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలందరూ సహకరించాలని, అప్పుడే గ్రామం అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వడ్డే నారాయణ, సిద్ధన్న, వెంకటేశ్వర్లు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



ఆకాశవాణిలో రాచర్ల విద్యార్థుల కార్యక్రమం

ప్రజాశక్తి - ప్యాపిలి

ఆకాశవాణి కర్నూలు కేంద్రం ద్వారా ఈ నెల 29న ఉదయం 9.30 గంటలకు రాచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సమర్పించిన చిన్నారిలోకం కార్యక్రమం ప్రసారం అవుతుందని హెచ్ఎం డాక్టర్ టి.సురేశ్ బాబు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూలు ఎఫ్ఎంలో విద్యార్థులతో దేశభక్తి, జానపద గీతాలు, నాటిక, కథ, శతకపద్యాలు మొదలైనవి ప్రసారమౌతాయని తెలిపారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.



వైద్యులను సన్మానిస్తున్న ఎంపీపీ రమేష్, సర్పంచ్ జయపాల్

పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

వెలుగోడు : వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని ఎంపీపీ లాలం రమేష్, వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జయపాల్లు ప్రారంభించారు. ఈ శిబిరంలో వివిధ వ్యాధులకు చెందిన 478 మందికి వైద్య సేవల తోపాటు ఉచితంగా మందులను అందించారు. విజయవాడ అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ నుండి ఎండి గ్యాస్ట్రో ఎండాలజిస్ట్ డాక్టర్ రమేష్, బీపీ- షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ శ్రీదేవి, గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ ఫిలిప్స్, నంద్యాల నుండి కీళ్ల - ఎముకల నిపుణులు పాండురంగారావు పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. నంద్యాల జ్యోతి ఫార్మా యజమానులు సుబ్రహ్మణ్యం రమేష్ లు తమవంతుగా 70 వేల రూపాయల విలువ చేసే మందులను ఉచితంగా అందించారు. రెప్రజెంట్ ఫారుక్ రూ.30 వేల విలువచేసే మందులను ఉచితంగా అందించారు. వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం సేవలు అభినందనీయమని అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ రమేష్ అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రెసిడెంట్ జి.రామలింగారెడ్డి, కార్యదర్శి మక్బూల్ భాష, కోశాధికారి సుల్తాన్ మోహిద్దీన్, పూర్వ విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఊపిరితిత్తుల ఉచిత వైద్య శిబిరం విజయవంతం

నంద్యాల : డేనియల్పురం గేట్ దగ్గర ఉన్న సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ ప్రాంగణంలో ఆసుపత్రి నిర్వాహకులు వైద్యులు హరినాథ్ రెడ్డి, లక్ష్మీప్రసన్నల నిర్వహణలో ఆదివారం నిర్వహించిన ఉచిత ఊపిరితిత్తుల జబ్బుల వైద్య శిబిరం విజయవంతమయింది. అంతకుముందు వైద్య శిబిరాన్ని గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, ప్రముఖ ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ రవీంద్రనాథ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా పేద ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. శిబిరంలో దాదాపు 300 మంది రోగులను వైద్యులు పరీక్షించారు. అవసరమైన వారికి లక్ష రూపాయల విలువైన ఊపిరితిత్తుల పరీక్షలు, గుండె స్కానింగ్ పరీక్షలు చేశారు. రూ. 3 లక్షల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.



జ్యోతి ప్రజ్వలన చేసి ఉచిత వైద్య శిబిరం ప్రారంభిస్తున్న డాక్టర్ దస్తగిరి రెడ్డి

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పొదుపు భవనంలో రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నూర్ మొహిద్దీన్కు సన్మాన సభ పట్టణ ముస్లిం అసోసియేషన్, ఉపాధ్యాయులు ,మిత్రుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అవార్డు గ్రహీత నూర్ మొహిద్దీన్ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉపాధ్యాయులు, మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని తెలిపారు. నూర్ మొహిద్దీన్ ఎన్నో సంవత్సరాల నుండి తనకు సుపరిచితుడని, విద్యార్థుల అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్నారని తెలిపారు. నూర్ మొహిద్దీన్ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవం నాడు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఇచ్చినట్లు చెప్పారు. ముస్లిం మైనార్టీలకు ఏ సమస్య వచ్చినా తాను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కార్యక్రమంలో షేక్ ముస్లిం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, మైనార్టీ నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్ అబ్దుల్ ఫైజ్ సయ్యద్ సజ్జాత్ హుసేన్, బషీర్ హమ్మద్, ఎవరెస్ట్ బాబు, ఎస్పి గఫూర్, రిటైర్డ్ హెచ్ఎం ఇస్మాయిల్, సయ్యద్, సైకిల్ షాప్ మహబూబ్ వలి, ఏపీటీఎఫ్ ఉపాధ్య సంఘం జిల్లా అధ్యక్షులు మాధవస్వామి పిఆర్టియు రాష్ట్ర నాయకులు రాంపుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు షాషావలి, బనగానపల్లె మండల అధ్యక్షులు బాల మదిలేటి, ఉర్దూ ఉపాధ్యాయ సంఘం నాయకులు అబ్దుల్ రషీద్, భాను, అహ్మద్ కలాం, గ్రామపంచాయతీ ఈవో ఖలీల్, పంచాయతీరాజ్ ఏఈ గౌస్, హసాన్, ఉపాధ్యాయులు, ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయమని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 16వ వార్డులో ఆదివారం ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి , విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్ మోహన్ రెడ్డితో కలిసి ఇంటింటా తిరిగారు. ప్రతి ఒక్కరికి మూడున్నర సంవత్సరాల కాలంలో జరిగిన అభివద్ధి, సంక్షేమం గురించి వివరించారు. ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, వరాలమ్మ, డాక్టర్ సుధామణి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, వైసిపి నాయకులు నజీర్, సునీల్, మున్సిపల్ ఏఈ సురేంద్ర, శానిటరీ అధికారి బాలస్వామి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'హెల్పింగ్ హ్యాండ్స్' సేవలు అభినందనీయం

- జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్లలోని హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి అన్నారు. ఆదివారం కొలిమిగుండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హెల్పింగ్ హ్యాండ్స్ వారి ఆధ్వర్యంలో కర్నూల్ బ్లడ్ బ్యాంక్ వారు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎస్ఐ రమేష్ రెడ్డి, వైసిపి నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వైవిఎస్ నారాయణరెడ్డిలు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్, ఎస్ఐలు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఒకరిని చూసి ఇంకొకరు కార్యక్రమాలు చేయాలని ఆసక్తి వస్తుందని చెప్పారు. అనంతరం ఎస్ఐ రమేష్ రెడ్డితో పాటు యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీరాము, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రభుత్వాస్పత్రిలో పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - డోన్

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి వెంట వచ్చిన సహాయకులకు పౌష్టికాహారం రొట్టె, పప్పు, గుడ్డును బాయిపల్లెకు చెందిన మల్లీరెడ్డి జనార్దన్ ఆర్థిక సహకారంతో ప్రార్థన సమయం నిర్వాహకులు జాన ప్రభాకర్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి పేదలు వస్తుంటారని, వారిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఆదివారం ఒక దాత సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎల్లయ్య, ఫక్రుద్దీన్, హొసన్నా వృద్ధాశ్రమము సూపర్వైజర్ మస్తాన్ బి పాల్గొన్నారు.

నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలో జువ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పగిడ్యాల జడ్పిటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పిటిసి జిల్లా ఖోఖో చైర్మన్ పుల్యాల నాగిరెడ్డిల కుమారుడు పుల్యాల చరణ్ రెడ్డి 21వ జయంతి సందర్భంగా తరుణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచి పెరుమాళ్ళ శేషన్న, రంగస్వామి, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రిలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న దృశ్యం

డ్రాయింగ్ మాస్టర్ హఠాన్మరణం

- పలు ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలు సంతాపం

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోని ఎస్పిజి ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ మాస్టర్గా పని చేస్తున్న సుందర్ రావు(59) ఆదివారం హఠ్మారణం చెందారు. ఈయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈయన మరణ వార్త తెలుసుకున్న ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు ముత్యాలపాడు గ్రామం చేరుకుని సుందర్ రావు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే యుటిఎఫ్ అధ్యక్షులు డెన్ని జాన్సన్, బెన్నయ్య, పలు ప్రజా సంఘాల నాయకులు, పలు దళిత సంఘ నాయకులు సంతాపం తెలిపారు.

ప్యాపిలి పిఎస్లో గుర్తు తెలియని వాహనాలు

ప్యాపిలి : ప్యాపిలి స్టేషన్ పరిధిలో 6 మోటార్ సైకిల్లు ఎలాంటి అధారాలు లేకుండా ఉన్నాయని ఎస్ఐ రాకేష్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసులు వాహనాల యజమానుల గురించి విచారించగా తెలియలేదని, దీనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రెండు బజాజ్ పల్సర్లు (డిహెచ్జి.బి. యు. ఎస్17374, డిహెచ్జెడ్. సి.సి.ఇ 95986, పోఎనెక్స్ ప్యాషన్ ప్లస్ హెచ్ ఏ10 ఇబి8జిఇ 55039, బజాజ్ క్యాలిబర్ ఎ పి21 ఎప్7400) నెంబర్ గల మోటార్ సైకిల్ల గురించి ఎవ్వరికయినా వివరాలు తెలిస్తే సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకొని పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు.

రాయలసీమ గర్జనను విజయవంతం చేయండి

నందికొట్కూరు : మూడు రాజధానులకు మద్దతుగా డిసెంబర్ 5న కర్నూల్లో జరుగు రాయలసీమ గర్జనలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర శాప్ చైర్మన్, వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కోరారు. ఆదివారం నందికొట్కూరు పట్టణంలో వైసిపి నాయకులు మన్సూర్ నూతన పెట్రోల్ బంకు నయారా ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఆర్టిసి డ్రైవర్ కుటుంబానికి బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పరామర్శ

జూపాడుబంగ్లా : మండ్లెం గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఒల్ల వెంకట రమణ ఈ నెల 25న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆదివారం పరామర్శించారు. వెంకటరమణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రమాదంపై ఆరా తీసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జెడ్పీటీసీ పోచ జగదీశ్వర రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తోకల కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ నాగార్జునరెడ్డి, నాయకులు రమేశ్ రెడ్డి, నరసింహ యాదవ్, బన్నూరు నానిబాబు, మండ్లెం నాయకులు తోకల విశ్వనాథ రెడ్డి, గంగాధర్ రెడ్డి, ఆనంద్ రజక, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు

కొత్తపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జల జీవన్ మిషన్ కేంద్ర సభ్యులు ఎన్.వాష్, ఎక్సపర్ట్స్ చిరంజీవి సైకియా ఈఆర్జిఏ.బేగ్ అన్నారు. ఆదివారం మండలంలోని గోకవరం గ్రామం మజరా బట్టువారిపల్లి గ్రామంలో జలజీవన్ మిషన్ కింద చేపట్టిన పనులను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద ప్రత్యేకంగా ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చి సురక్షితమైన మంచినీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నందికొట్కూరు ఆర్డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సిహెచ్ విద్యాసాగర్, కొత్తపల్లి ఏఈ త్రిలింగేశ్వర్ రెడ్డి, జెజెఎం జిల్లా ప్రాజెక్టు మానిటరింగ్ సభ్యులు భీమాశంకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, సర్పంచులు మారెన్న, విజయ్ కుమార్, ఐఎస్ఏ స్టార్ట్ యూత్ అసోసియేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివంగత ఎమ్మెల్సీ చల్లా జీవితంపై పుస్తకం

అవుకు : అనంతపురం పట్టణానికి చెందిన తోపుదుర్తి రామ్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ చల్లా భగీరథ్ రెడ్డిపై అభిమానంలో ఆయన జీవితంలో జరిగిన ముఖ్యమైన ఘట్టాలను పుస్తక రూపంలో రచించారు. ఈ పుస్తకాన్ని దివంగత ఎమ్మెల్సీ సతీమణి అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మికి ఆదివారం చల్లా భవన్లో అందించి తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం చల్లా శ్రీలక్ష్మి తోపుదుర్తి రామ్మోహన్ రెడ్డిని అభినందించారు.

అహోబిలంలో సినీ నటుడు శరత్ బాబు

ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని సినీ నటుడు శరత్ బాబు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎగువ, దిగువ అహోబిలాల్లో ఆయన రాకను పురస్కరించుకొని ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎగువ అహోబిలంలో స్వయంభుగా వెలసిన నరసింహస్వామి, చెంచులక్ష్మి అమ్మవార్లను, అలాగే దిగువ అహోబిలంలో వెలసిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, అమతవల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అష్టోత్తర పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అర్చకులు సినీనటుడు శరత్ బాబును వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

శ్రీశైల దేవస్థానం అన్నదాన పథకానికి విరాళం

శ్రీశైలం : శ్రీశైల దేవస్థానం అన్నదాన పథకానికి ఆదివారం నంద్యాలకు చెందిన ఎన్. మురళీధర్ రెడ్డి రూ.1,00,116 విరాళంగా దేవస్థానం అధికారులకు అందజేశారు. దాత ముందుగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని ఆ తర్వాత విరాళాన్ని అందజేశారు. దాతకు శేష వస్త్రాలను, ప్రసాదాలను, సంబంధిత పత్రాలను ఆలయ అధికారులు అందజేశారు.

శిరివెళ్లలో జోరుగా గుట్కా విక్రయాలు

సిరివెళ్ల : శిరివెళ్ల మండల కేంద్రంలో సీనియర్ గుట్కా డాన్ తన గుట్కా వ్యాపార విస్తరణకు ముమ్మరంగా చక్రం తిప్పుతున్నాడు. చోటా మోటా నాయకులను వెంటబెట్టుకొని తన వ్యా పారానికి ఎవరు అడ్డుపడకుండా మేనేజ్ చేసుకుంటూ పోతు న్నారని సిరివెళ్లలో బహిరంగంగా చర్చ నడుస్తోంది. గుట్కా డాన్ ఇటీవల గత కొన్ని నెలలుగా ఇతర జిల్లాలో మకాం వేసి వ్యాపారాన్ని కొనసాగిస్తూనే, ప్రస్తుతం నేరుగా గుట్కా విక్రయాలు జోరుగా సాగిస్తున్నట్లు సమాచారం. గుట్కా డాన్ తమ్ముడిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, తండ్రిని కూడా అదుపులోకి తీసుకుని అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.